గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్

తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 131, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, ఆదివారం - 16- జూన్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఢిల్లీలో నీటి సంక్షోభంపై మట్టి కుండలతో కాంగ్రెస్ నిరసన



ఢిల్లీ : దేశ రాజధానిలో నీటి సంక్షోభం రోజు రోజుకు తీవ్రం అవుతున్న సంగతి తెలిసిందే. నగర ప్రజలు వాటర్ ట్యాంకర్ల వద్ద ఖాళీ బిందెలతో నీళ్ల కోసం ఎగబడుతున్న ఘటనలు ప్రతి ఏరియాలో కనపడుతున్నాయి. ఇదిలా ఉంటే ఢిల్లీ కాంగ్రెస్ నాయకులు శనివారం నగర మంతటా మట్టి కుండలను తలపై పెట్టుకుని నిరసనలు చేశారు. మిగతా..2లో

## మావోయిస్టులకు షాక్: భారీ ఎన్‌కౌంటర్‌లో 8మంది మావోయిస్టులు మృతి తెలంగాణాలోనూ అలెర్ట్!!



ఢిల్లీ: మావోయిస్టులకు మరోమారు గట్టి దెబ్బ తగిలింది. ఇటీవల కాలంలో యాంటీ నక్సల్ ఆపరేషన్ జోరుగా సాగుతుంది. ఇక ఎన్ కౌంటర్ లలోనూ భారీగా మావోయిస్ట్ పార్టీకి ప్రాణ నష్టం జరుగు తుంది. తాజాగా మళ్ళీ చత్తీస్ గడ్ లో భారీ ఎన్కొంటర్ చోటుచేసుకుంది. నారాయణపూర్ జిల్లాలో పోలీసులకు నక్సలైట్లకు మిగతా..2లో

## మూడేళ్ళలో భారత్ వృద్ధి ఎలా ఉంటుందంటే?.. వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్

ఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో సహా వచ్చే మూడేళ్లలో 6.7 శాతం స్థిరమైన వృద్ధిని నమోదు చేయడం ద్వారా భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఇండియా ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసా గుతుందని వరల్డ్ బ్యాంకు మంగళవారం విడుదల చేసిన నివేదిక పేర్కొంది. భారత్ 2023-24 మిగతా..2లో




## మానవ-కేంద్రీకృత ఏఐ విధానం ద్వారా మెరుగైన భవిష్యత్తు



- ఈ దిశగా భారత్ కృషి చేస్తోందన్న భారత ప్రధాని
- సామాజిక అసమానతల తగ్గింపునకు టెక్నాలజీ వినియోగం పెరగాలన్న మోదీ
- జీ7 సదస్సులో 'అందరికీ ఏఐ' అనే అంశంపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ:ఇటలీలో 'జీ7 సదస్సు 2024' వేదికపై భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలకమైన వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు..




హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మరోసారి ఐఏఎస్‌ల బదిలీలు చేపట్టింది. మొత్తం 20 మంది ఐఏఎస్‌లకు స్థాన చలనం కల్పిస్తూ.. శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఖమ్మం జిల్లాకు మిగతా..2లో

## ఆకాశాన్నంటుతున్న కూరగాయలు, ఉల్లి ధరలు.. సామాన్యులకు పట్టపగలే చుక్కలు!!



ఢిల్లీ: సహజంగా వేసవి రాగానే కూరగాయల ధరలు పెరుగుతాయి. వర్షాకాలం ప్రారంభం కాగానే ధరలు కాస్త తగ్గుతాయి. కానీ ఈ సంవత్సరం అందుకు భిన్నంగా ఎండాకాలం ధరలు నామ మాత్రంగా పెరిగి, వర్షాకాలం మొదట్లో ధరలు అమాంతం చుక్కలను తాకుతున్నాయి. మిగతా..2లో

# రేవంత్‌కు టాస్క్.. కేబినెట్ విస్తరణలో ఎవరికో చోటు?

రేవంత్ ఇక ప్రభుత్వంపై, రాష్ట్రంలో పార్టీపై ఫోకస్

మంత్రివర్గంలో త్వరలోనే మార్పులు, చేర్పులు ఉండే అవకాశం

ఆగస్టు 15 లోపు పూర్తిస్థాయి కేబినెట్‌ను సిద్ధం చేసుకోవాలి



హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌కు మెజారిటీ స్థానాలు అందించేందుకు తీవ్రంగా కష్టపడ్డ సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పుడు మరో టాస్క్. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 8 సీట్లు దక్కిన సంగతి తెలిసిందే. దీంతో డబుల్ డిజిట్ సీట్లను గెలుచుకోలేకపోయిన కాంగ్రెస్ రేవంత్‌పై మిగతా..2లో

# అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు శ్రీకారం..!

100 రోజుల ప్రణాళిక సిద్ధం, నేటి నుంచే పనులు

సెప్టెంబరు 21లోగా 203 క్యాంటీన్లు ప్రారంభించనున్నారు

అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది

ఇతర అవసరాలపై ప్రాథమిక నివేదిక రూపొందించాలి

పాత డిజైన్ మేరకు మిగిలిన వాటి నిర్మాణ పనులకు టెండర్లు పిలవాలి




అమరావతి: ఏపీలో కొత్త ప్రభుత్వం రావటంతో కీలక నిర్ణయాలు తీసుకునే పనిలో పడింది. ఓవైపు శాఖలవారీగా ప్రక్షాళన చేస్తూనే.. మరోవైపు కీలక పథకాలపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా.. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను ఏపీ ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ ప్రక్రియ ఇవాళ్టి నుంచే మొదలవుతుంది. సెప్టెంబరు 21లోగా 203 క్యాంటీన్లు ప్రారంభిం

ఓవైపు శాఖలవారీగా ప్రక్షాళన చేస్తూనే.. మరోవైపు కీలక పథకాలపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా.. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను ఏపీ ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ ప్రక్రియ ఇవాళ్టి నుంచే మొదలవుతుంది. సెప్టెంబరు 21లోగా 203 క్యాంటీన్లు ప్రారంభించనున్నారు

...నున్నారు.పుర, నగరపాలక సంస్థల కమిషనర్లతో పాటు ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళికా విభాగం




అధికారులను ఇందులో భాగస్వాములను చేశారు. 2019లో ప్రారంభించిన క్యాంటీన్ల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి.. వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది. మిగతా..2లో

## విచారణ కమిషన్ బాధ్యతల నుంచి తప్పుకోండి...



వివరాలు 2లో..

: జస్టిస్ నరసింహారెడ్డికి కేసీఆర్ సంచలన లేఖ

హైదరాబాద్ : : ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలుతో పాటు యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ల విషయంలో వివరణ ఇవ్వాల్సిందిగా మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ నర్సింహారెడ్డి నేతృత్వంలోని జ్యుడిషియల్ కమిషన్ గతంలో నోటీసు ఇచ్చింది. అయితే, రాత పూర్వక వివరణకు డెడ్‌లైన్ నేటితో ముగియనుంది. ఈ క్రమంలోనే శనివారం ఉదయం జస్టిస్ నరసింహా రెడ్డి కమిషన్‌కు లేఖ రాశారు. మొత్తం 12 పేజీలతో కూడిన కాపీ ప్రతి కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా లేఖలో ఆయన చాలా విషయాలను ప్రస్తావించారు. రాజకీయ కక్షతోనే దురుద్దేశపూర్వకంగా విచారణ కమిషన్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. మిగతా..2లో

## ఏపీలో మందగించిన నైరుతి రుతుపవనాల గమనం




అనుకూలంగా లేని పరిస్థితులు

ఉత్తరాంధ్రకు ఇంకా విస్తరించని వైనం

మరో రెండు మూడు రోజుల సమయం పట్టొచ్చంటున్న వాతావరణ నిపుణులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అంతటా నైరుతి రుతుపవనాలు విస్తరించేందుకు పరిస్థితులు అను కూలించడం లేదు. ఫలితంగా కొన్ని ప్రాంతా లను నైరుతి రుతుపవనాలు మిగతా..2లో

## మైక్రోసాఫ్ట్ విజయానికి భారతీయులే కారణం: బిల్ గేట్స్



జెరోడా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ పాడ్ కాస్ట్ లో పాల్గొన్న గేట్స్

భారత్ తో తనకు మొదటి నుంచి మంచి అనుబంధం ఉందని వెల్లడి

మైక్రోసాఫ్ట్ ఎదుగుదల వెనుక భారతీయ నిపుణుల కృషి ఉందని స్పష్టీకరణ

ఢిల్లీ : మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తాజాగా జెరోడా సహవ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్ కాస్ట్ లో పాల్గొన్నారు. మిగతా..2లో

# ప్రత్యేక హోదా కుదరదు

ప్రస్తుత నిబంధనల ప్రకారం ఆచరణ సాధ్యం కాదు

ఏపీ, బీహార్ వంటి రాష్ట్రాల ప్రత్యేక హోదా డిమాండ్ మళ్లీ తెరపైకి

ఈ రెండు రాష్ట్రాల్లోని పార్టీలూ తమ రాష్ట్రాల్లో అధికార పార్టీలే

ఏపీ, బీహార్లకు ఆర్థిక ప్యాకేజీలు విడుదల చేసే అవకాశం : నిపుణుల వెల్లడి





న్యూఢిల్లీ:కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో ఏపీ, బీహార్ వంటి రాష్ట్రాల ప్రత్యేక హౌదా డిమాండ్ మళ్లీ తెరపైకి వచ్చింది. ఏపీ నుంచి టీడీపీ- జనసేన, బీహార్ నుంచి జేడీ(యూ)లు కేంద్రంలో మోడీ సర్కారు మళ్లీ ఏర్పడటంలో కింగ్ మేకర్లుగా మారాయి. ఈ రెండు రాష్ట్రాల్లోని పార్టీలూ తమ రాష్ట్రాల్లో అధికార పార్టీలే. దీంతో ప్రత్యేక మిగతా..2లో

## జులై 15 నాటికి ఇంటర్ విద్యార్థులకు బ్యాక్ ప్యాక్



- విద్యాశాఖ అధికారులతో నారా లోకేశ్ సమీక్ష
- విద్యారంగం మౌలిక సదుపాయాలు, డ్రాప్ అవుట్స్ పై చర్చ
- మధ్యాహ్న భోజనం, సిలబస్ పై అధికారులకు సూచనలు
- పలు అంశాలపై నివేదికలు కోరిన లోకేశ్

అమరావతి: మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నేడు సమీక్ష నిర్వహించారు. విద్యా రంగం మౌలిక సదుపాయాలు, డ్రాప్ అవుట్స్ తదితర అంశాలపై చర్చించారు. విద్యావ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుడుతున్నట్టు లోకేశ్ తెలిపారు. మిగతా..2లో

# ఢిల్లీలో నీటి సంక్షోభంపై మట్టి కుండలతో కాంగ్రెస్ నిరసన

## మొదటి పేజి తరువాయి

నగర ప్రజలు వాటర్ ట్యాంకర్ల వద్ద ఖాళీ బిందెలతో నీళ్ల కోసం ఎగబడుతున్న ఘటనలు ప్రతి ఏరియాలో కనపడుతున్నాయి. ఇదిలా ఉంటే ఢిల్లీ కాంగ్రెస్ నాయకులు శనివారం నగర మంతటా మట్టి కుండలను తలపై పెట్టుకుని నిరసనలు చేశారు. ఢిల్లీలోని మొత్తం 280 బ్లాకుల్లో ఉదయం 10 గంటలకు నిరసనలు ప్రారంభమయ్యాయి. తలపై మట్టి కుండలతో, కాంగ్రెస్ జెండాలను చేతిలో పట్టుకుని నిరసనకారులు ఢిల్లీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు, అనంతరం కుండలను నేలపై పగులగొట్టారు. ఈ నిరసనలో ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, నీటి సమస్యపై పరిష్కారం గురించి చర్చించడానికి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో నీటి కొరతను తీర్చేందుకు ఢిల్లీ ప్రభుత్వం ముందుగా సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదని, దీంతో ప్రజలు నీటి ట్యాంకర్ల వెంట పరుగులు తీయాల్సి వచ్చిందని, రానున్న రోజుల్లో నీటి కొరత మరింత ఎక్కువ అవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలను ముమ్మరం చేయాలని అన్నారు. యమునా నదికి తక్కువ నీరు చేరుతున్నందున ఢిల్లీలో నీటి సరఫరా నిరంతరం తగ్గుతోందని మంత్రి అతిషి శుక్రవారం చెప్పారు. ఢిల్లీకి దక్కాల్సిన నీటి వాటాను బీజేపీ పాలిత హర్యానా విడుదల చేయడం లేదని ఆప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది.

# మూడేళ్ళలో భారత్ వృద్ధి ఎలా ఉంటుందంటే?.. వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్

## మొదటి పేజి తరువాయి

ఇండియా ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసా గుతుందని వరల్డ్ బ్యాంకు మంగళవారం విడుదల చేసిన నివేదిక పేర్కొంది. భారత్ 2023-24 ఆర్థిక సంవత్సరం వృద్ధి 8.2 శాతానికి చేరుకుందని వరల్డ్ బ్యాంక్ అంచనా వేసింది. ఇది జనవరిలో నిపుణులు అంచనా వేసినదానికంటే 1.9 శాతం ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. 2025-26లో 2.7 శాతానికి చేరుకునే ముందు 2024లో వృద్ధి 2.6 శాతం వద్ద స్థిరంగా ఉంటుందని పేర్కొంది. భారతదేశంలో ప్రాంతీయ వృద్ధి కూడా గణనీయంగా పెరుగుతోంది. బంగ్లాదేశ్‌లో వృద్ధి పటిష్టంగా ఉంటుంది. అయితే పాకిస్తాన్, శ్రీలంకలు నెమ్మదిగా బలపడే సూచనలు ఉన్నాయి. ఇండియా మాత్రమే ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతుందని వెల్లడించింది. వ్యవసాయోత్పత్తి పుంజుకోవడం, ద్రవ్యోల్బణం తగ్గడం వల్ల ప్రైవేట్ వినియోగ వృద్ధి ప్రయోజనం పొందుతుందని వరల్డ్ బ్యాంక్ పేర్కొంది. జేడీపీకి సంబంధించి ప్రస్తుత వ్యయాన్ని తగ్గించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రభుత్వ వినియోగం నెమ్మదిగా మాత్రమే పెరుగుతుందని అంచనా వేశారు. ప్రపంచ ద్రవ్యోల్బణం 2024లో 3.5 శాతం.. 2025లో 2.9 శాతానికి మధ్యస్థంగా ఉంటుందని అంచనా వేశారు. ఈ క్షీణత కేవలం ఆరు నెలలు మాత్రమే ఉంటుంది. ఆ తరువాత వేగంగా పుంజుకుంటుందని.. అయితే కేంద్ర బ్యాంకులు పాలసీ వడ్డీ రేట్లను తగ్గించడంలో జాగ్రత్తగా ఉండాలని పేర్కొంది.

# ఏపీలో మందగించిన నైరుతి రుతుపవనాల గమనం

## మొదటి పేజి తరువాయి

ఫలితంగా కొన్ని ప్రాంతా లను నైరుతి రుతుపవనాలు ఇంకా తాకలేదు. నిజానికి ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు అంచనా కంటే 3 రోజులు ముందుగానే ఏపీలోకి ప్రవేశించాయి. ఈ నెల 2న రాష్ట్రాన్ని తాకినప్పటికీ ఆ తర్వాత వేగంగా విస్తరించడంలో మందగించాయి. ఉత్తరాంధ్రను నైరుతి మేఘాలు ఇంకా పలకరించలేదు. ఈ నెల 8న గోదావరి జిల్లాలను దాటిన నైరుతి మేఘాలు శుక్రవారం నాటికి కూడా ఉత్తరాంధ్రకు విస్తరించలేదు. మరో రెండు మూడు రోజుల్లో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంపూర్ణంగా విస్తరించే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేశారు. నైరుతి రుతుపవనాలు పూర్తిగా విస్తరించనందున రాష్ట్రంలోని ఒకటి, రెండు ప్రాంతాల్లో మినహాయించి వర్షాలు అంత పెద్ద ఆశాజనకంగా లేవని తెలుస్తోంది. కాగా మూడు రోజుల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వానలు పడతాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

రానున్న మూడు రోజుల్లో వర్షాలు.. : అమరావతి వాతావరణ కేంద్రం కీలక ప్రకటన చేసింది. రాయలసీమ నుంచి మధ్య బంగాళాఖాతం వరకు ద్రోణి కొనసాగుతోందని, దీని ప్రభావంతో రానున్న 3 రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడతాయని అప్రమత్తం చేసింది. మరోవైపు రాష్ట్రంలో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని, అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

ఈ జిల్లాల్లో వర్షాలు : కాకినాడ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో శనివారం అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది. పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. కాగా శుక్రవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షం పడింది. ఈ జాబితాలో పార్వతీపురం మన్యం, కర్నూలు, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, అనకాపల్లి, శ్రీకాకుళం, నంద్యాల జిల్లాలు ఉన్నాయి. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. విజయనగరం జిల్లా రాజాంలో అత్యధికంగా 78.25 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# ఆకాశాన్నంటుతున్న కూరగాయలు, ఉల్లి ధరలు..

ఢిల్లీ: సహజంగా వేసవి రాగానే కూరగాయల ధరలు పెరుగుతాయి. వర్షాకాలం ప్రారంభం కాగానే ధరలు కాస్త తగ్గుతాయి. కానీ ఈ సంవత్సరం అందుకు భిన్నంగా ఎండాకాలం ధరలు నామ మాత్రంగా పెరిగి, వర్షాకాలం మొదట్లో ధరలు అమాంతం చుక్కలను తాకుతున్నాయి. ఉల్లిపాయల నుంచి కూరగాయల వరకు అన్ని ధరలు పెరగడంతో సామాన్యుల పరిస్థితి దారుణంగా తయారయింది.

కూరగాయలు, ఉల్లిపాయలు కొనలేని ధరలు : ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అంటూ సామాన్యులు కూరగాయలను, ఉల్లిపాయలను కొనాలంటే లబోదిబోమంటున్నారు.ప్రస్తుతం దాదాపు అన్ని కూరగాయల ధరలు కిలో 80 రూపాయల వరకు పలుకుతున్నాయి. 15 రోజుల వ్యవధి లోనే ఉల్లిపాయలు, టమాట సహా అన్ని కూరగాయల ధరలు 60 శాతం వరకు పెరిగాయి. డిమాండ్ కు తగ్గట్టు ఉత్పత్తి లేకపోవడంతో ధరలు పెరుగుతున్నట్టుగా తెలుస్తుంది.

అమాంతం పెరిగిపోయిన కూరగాయల ధరలు : మే నెల మూడో వారంలో 20 రూపాయలు పలికిన ఉల్లిపాయల ధరలు, కిలో ప్రస్తుతం 50 రూపాయలకు చేరింది. టమాటా ధర కూడా ప్రస్తుతం కిలో 50 రూపాయలకు పైనే పలుకుతుంది. ఇక క్యారెట్, వంకాయలు, బీన్స్, బీరకాయలతో పాటు ఆకుకూరల ధరలు కూడా అమాంతం పెరిగాయి. తెలంగాణ జనాభాకు ప్రతి ఏడాది 38.54 లక్షల టన్నుల కూరగాయలు అవసరమవుతాయి.

తెలంగాణాలో డిమాండ్ కు తగ్గటు లేని కూరగాయల ఉత్పత్తి : అయితే ప్రస్తుతం 19.54 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్న పరిస్థితి ఉంది. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా ఉత్పత్తి లేకపోవడం, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులు చేసుకోవాల్సి రావడం కారణంగా కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలలో బాగా పెరిగిన కూరగాయల ధరలు, ఉల్లిపాయల ధరలు కూరగాయలు కొనాలంటే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి.

ధరాఘాతం శరా ఘాతంగా : ప్రస్తుతం నిత్యవసర వస్తువుల ధరలతో పాటు, కూరగాయల పైన కూడా పడుతున్న ధరాఘాతం సామాన్యులకు శరాఘాతంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం కొండెక్కి కూర్చున్న కూరగాయలు, ఉల్లిపాయల ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటే బాగుంటుందన్న అభిప్రాయం సామాన్యుల నుండి వ్యక్తం అవుతుంది.

# విచారణ కమిషన్ బాధ్యతల నుంచి తప్పుకోండి...

## మొదటి పేజి తరువాయి

మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ నర్సింహారెడ్డి నేతృత్వంలోని జ్యుడిషియల్ కమిషన్ గతంలో నోటీసు ఇచ్చింది. అయితే, రాత పూర్వక వివరణకు డెడ్‌లైన్ నేటితో ముగియనుంది. ఈ క్రమంలోనే శనివారం ఉదయం జస్టిస్ నరసింహా రెడ్డి కమిషన్‌కు లేఖ రాశారు. మొత్తం 12 పేజీలతో కూడిన కాపీ ప్రతి కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా లేఖలో ఆయన చాలా విషయాలను ప్రస్తావించారు. రాజకీయ కక్షతోనే దురుద్దేశపూర్వకంగా విచారణ కమిషన్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కమిషన్ విచారణ పారదర్శకంగా లేదని.. విచారణ పూర్తికాకుండానే ప్రెస్ మీట్ పెట్టారని ఆక్షేపించారు. అక్కడ కూడా పదేళు సీఎంగా పనిచేసిన తన పేరును పదేపదే ప్రస్తావించారని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ బిడ్డ అయిన చైర్మన్ జస్టిస్ నరసిహారెడ్డి వ్యాఖ్యలు బాధ కలిగించాయని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ వ్యవహరించిందని, జూన్ 15 లోపే సమాధానం ఇవ్వాలని అనుకున్నానని, కానీ విచారణ నిష్పక్షపాతంగా లేదని అర్థమైందని తెలిపారు. కమిషన్ ఎదుట తాను హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు అనుకున్నానని కేసీఆర్ లేఖలో ప్రస్తావించారు. తమ ప్రభుత్వ హయాంలో కరెంట్ విషయంలో విప్లవాత్మక మార్పులను చేసి చూపించామని తెలిపారు. ప్రజలకు 24 గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్ అందజేశామని అన్నారు. రాష్ట్రంలో ఏర్పడక ముందు విద్యుత్ రంగం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉందని అది జగమెరిగిన సత్యమని అన్నారు. కరెంట్ కోతలతో మోటార్లు కాలిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడే వారని వివరించారు. ఆ కాలంలో జనరేటర్లు, ఇన్వర్టర్ల కాలమే నడిచిందని తెలిపారు. ఎలక్ట్రిసిటీ యాక్ట్-2003 ప్రకారం న్యాయ ప్రతిపత్తి కలిగిన స్టేట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ తీర్పులకు లోబడే విద్యుత్ కొనుగోళ్లు చేశామని వివరించారు. ఇక ఛత్తీస్‌ఘడ్ నుంచి రాష్ట్ర విద్యుత్ సంస్థలు కరెంట్ కొనుగోలు చేయడంపై నాటి టీడీపీ ఎమ్మెల్యే తెలంగాణ ఈఆర్సీకి అభ్యతరాలు తెలిపారని గుర్తు చేశారు. ఆయన చేసిన ఆక్షేపణలు పరిశీలించి, పరిగణలోకి తీసుకున్న తరువాతే తెలంగాణ విద్యుత్ సంస్థలు చేసిన ప్రతిపాదనలకు ఈఆర్సీ ఆమోద్ర ముద్ర వేసిందని తెలిపారు. ఒకవేళ ఈఆర్సీ నిర్ణయాలపై అభ్యంతరాలు ఉంటే ఎలక్ట్రిసిటీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లొచ్చని, లేకపోతే దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టుకు వెళ్లే స్వేచ్ఛను చట్టం రేవంత్‌రెడ్డికి కల్పించదని లేఖలో పేర్కొన్నారు. అయితే, లేఖ చివర్లో 'ఎక్వయిరీ కమిషన్ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా వైదొలగాల్సిందిగా నరసింహారెడ్డికి కేసీఆర్ సూచించడం హాట్ టాపిక్‌గా మారింది.

# ప్రత్యేక హెూదా కుదరదు

## మొదటి పేజి తరువాయి

ఏపీ నుంచి టీడీపీ- జనసేన, బీహార్ నుంచి జేడీ(యూ)లు కేంద్రంలో మోడీ సర్కారు మళ్లీ ఏర్పడటంలో కింగ్ మేకర్లుగా మారాయి. ఈ రెండు రాష్ట్రాల్లోని పార్టీలూ తమ రాష్ట్రాల్లో అధికార పార్టీలే. దీంతో ప్రత్యేక హోదా అంశం ఆసక్తికరంగా మారింది. వాస్తవానికి 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి, ఎన్నో ఏండ్ల క్రితం నుంచి బీహార్కు ప్రత్యేక హోదా కల్పించాలన్న డిమాండ్లు వినిపించాయి. ప్రస్తుతం ఈ రెండు రాష్ట్రాలకు చెందిన అధికార పార్టీలు కేంద్రంలో మోడీ ప్రభుత్వ ఏర్పాటుకు కీలకంగా మారటం నేపథ్యంలో.. ప్రత్యేక హోదాను టీడీపీ, జేడీ(యూ)లు బలంగా వినిపించే అవకాశా లున్నాయని వార్తలు వెలువడుతున్నాయి. అయితే ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఉండదని నిపుణులు చెప్తున్నారు. వారి అభిప్రాయాల ప్రకారం.. ఆగస్టు 2014లో 13వ ప్రణాళికా సంఘం రద్దుతో, 14వ ఆర్థిక సంఘం ప్రత్యేక, సాధారణ కేటగిరీ రాష్ట్రాల మధ్య ఎలాంటి భేదాన్ని చూపలేదు. ప్రభుత్వం 14వ ఫైనాన్స్ కమిషన్ సిఫారసులను ఆమోదించింది. ఏప్రిల్ 1, 2015 నుంచి కేంద్రం నుంచి రాష్ట్రాలకు పన్ను పంపిణీని 32 శాతం నుంచి 42 శాతానికి పెంచింది. ఏదైనా వనరులను అంతరం ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు రెవెన్యూ లోటు గ్రాంట్ల కొత్త నిబంధనను కూడా జోడించింది. కొత్త నిబంధన ప్రకారం, 2014-15లో రూ. 3.48 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్రాలకు 2015-16లో మొత్తం వికేంద్రీకరణ(డివల్యూషన్) రూ. 1.78 లక్షల కోట్లకు పెరిగి రూ.5.26 లక్షల కోట్లకు చేరింది. జనాభా పనితీరును ప్రోత్సహించడానికి ఉద్దేశించిన ఫార్ములా ద్వారా రాష్ట్రాల వాటా నిర్ణయించబడుతుంది. ప్రతి రాష్ట్రం దాని స్వంత పన్ను ఆదాయాన్ని సమీకరించుకోవటానికి ప్రయత్నిస్తుంది. ఫార్ములా భౌగోళిక ప్రాంతం, అటవీ విస్తీర్ణం, రాష్ట్ర తలసరి ఆదాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. 2019లో జమ్మూకాశ్మీర్ను కేంద్రపాలిత ప్రాంతంగా రూపొందించిన తర్వాత ఎన్కే సింగ్ నేతృత్వంలోని 15వ ఆర్థిక సంఘం పన్నుల పంపిణీని సవరించి, 42 శాతం నుంచి 41 శాతానికి తగ్గించింది. కాబట్టి రాష్ట్రాలకు ప్రస్తుతం పన్ను పంపిణీ 2026 వరకు 41 శాతంగా ఉన్నది. మార్చి 2015 వరకు వర్తించే ప్రత్యేక కేటగిరీ హోదా కింద, ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలు అన్ని కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్రం నుంచి ఆర్థిక సహకారంలో 90 శాతం పొందుతున్నాయి. రాష్ట్రాల సహకారం కేవలం 10 శాతానికి పరిమితం చేయబడింది. అసోం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, మణిపూర్, నాగాలాండ్, మిజోరం, సిక్కిం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్ వంటి రాష్ట్రాలు 2015కి ముందు ప్రత్యేక కేటగిరీ రాష్ట్ర హోదాను పొందాయి. ప్రత్యేక హోదా కేటగిరీ లేనప్ప టికీ ఈశాన్య, కొండ ప్రాంతాలకు 90:10 నిబంధన ఇప్పటికీ వర్తిస్తున్నది. అన్ని ఇతర రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో కేంద్ర నిధులను అందుకుంటాయి. అంటే.. 60 శాతం కేంద్ర ప్రభుత్వ సహకారం, 40 శాతం రాష్ట్రాల వాటా. ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రా లకు ప్రత్యేక కేటగిరీ హోదా లేదన్నది స్పష్టమని నిపుణులు చెప్తున్నారు. కానీ, రెవె న్యూ లోటు, వనరుల అంతరాన్ని ఎదుర్కొం టున్న రాష్ట్రాలకు అదనపు ఆర్థిక సహాయ ప్యాకేజీని మంజూరు చేసే అవకాశం కేంద్రానికి ఉన్నదని వారు అంటున్నారు. కాబట్టి, ప్రత్యేక హోదాకు బదులు ఈ పథకం కింద ఏపీ, బీహార్లకు అదనపు నిధులు మంజూరు చేసే అవకాశాముంటుందని నిపుణులు, విశ్లేషకులు చెప్తున్నారు. మోడీ 3.0 నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం హోదానుపున: సమీక్షించాలని, ప్రత్యేక కేటగిరీ హోదా కోసం ఏపీ, బీహార్ల డిమాండ్లను నెరవేర్చాలని నిర్ణయించుకుంటే, ఆ ప్రతిపాదనను అరవింద్ పనగారియా ఆధ్వర్యంలోని 16వ ఆర్థిక సంఘానికి లేదా వాటి క్లియరెన్స్ కోసం నిటి ఆయోగ్కు పంపాల్సి ఉంటుంది. ఏపీ, బీహార్లతో పాటు ఒడిశా, ఛత్తీస్గఢ్, రాజస్థాన్లు కూడా ప్రత్యేక హోదా కోసం డిమాండ్ చేస్తున్నాయి.



# రేవంత్‌కు టాస్క్.. కేబినెట్ విస్తరణలో ఎవరికో చోటు?

## మొదటి పేజి తరువాయి

ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 8 సీట్లు దక్కిన సంగతి తెలిసిందే. దీంతో డబుల్ డిజిట్ సీట్లను గెలుచుకోలేకపోయిన కాంగ్రెస్ రేవంత్‌పై కాస్త అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ ఎన్నికల హడావుడి నుంచి బయటపడ్డ రేవంత్ ఇక ప్రభుత్వంపై, రాష్ట్రంలో పార్టీపై ఫోకస్ పెట్టారు. త్వరలోనే ఆయన కేబినెట్‌ను విస్తరించే అవకాశం ఉంది. ఈ సమాచారం తెలుసుకున్న పార్టీ ఎమ్మెల్యేలు తమ ప్రయ్నతాలను మొదలెట్టినట్లు టాక్.తెలంగాణ మంత్రివర్గంలో త్వరలోనే మార్పులు, చేర్పులు ఉండే అవకాశం ఉంది. దీని కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే కసరత్తులు పూర్తి చేశారని తెలిసింది. మరోవైపు కేబినెట్ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు సమాచారం. గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తర్వాత ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్‌తో సహా 12 మందితో మంత్రివర్గం ఏర్పడింది. ఇప్పుడు ఖాళీగా ఉన్న ఆరు స్థానాలను భర్తీ చేయనున్నట్లు తెలిసింది. లోక్‌సభ ఎన్నికల్లో కష్టపడి పార్టీ కోసం పని చేసిన వాళ్లకు మంత్రివర్గ కూర్పులో ప్రాధాన్యం ఉంటుందని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15 లోపు పూర్తిస్థాయి కేబినెట్‌ను సిద్ధం చేసుకోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలిసింది. అయితే మంత్రి పదవిపై చాలా మంది నేతలే ఆశ పెట్టుకున్నారు. ఇప్పటికే పదవి కోసం ఆశావహులు తమ ప్రయత్నాలనూ మొదలెట్టారు. ఈ నేపథ్యంలో పదవి ఎవరికివ్వాలన్నది రేవంత్‌కు పెద్ద టాస్క్‌గా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం రెడ్డి సామాజిక వర్గం నుంచి నలుగురు, ఎస్సీ, బీసీ సామాజిక వర్గాల నుంచి ఇద్దరు, ఎస్టీ, కమ్మ, వెలమ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున కేబినెట్‌లో ఉన్నారు. కొత్తగా మైనారిటీలకు అవకాశం కల్పించాలని రేవంత్ చూస్తున్నట్లు తెలిసింది. ఒకరిని ఎమ్మెల్సీగా చేసి మంత్రి పదవి ఇచ్చే ఆస్కారముంది. ఇక ముదిరాజ్ వర్గం నుంచి కూడా ఒకరికి కేబినెట్‌లో చోటు దక్కే ఛాన్స్ ఉంది. మరోవైపు ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు కాకుండా కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్న వాళ్లకు మంత్రి పదవులు ఇవ్వాలన్నది హైకమాండ్ ఆలోచనగా తెలుస్తోంది.

# జులై 15 నాటికి ఇంటర్ విద్యార్థులకు బ్యాక్ ప్యాక్

## మొదటి పేజి తరువాయి

విద్యా రంగం మౌలిక సదుపాయాలు, డ్రాప్ అవుట్స్ తదితర అంశాలపై చర్చించారు. విద్యావ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుదుతున్నట్టు లోకేశ్ తెలిపారు. ఏడాదిలోగా పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జులై 15 నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాక్ పాక్ ఇవ్వాలని కీలక నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. గత ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాక్ పాక్ ఇవ్వకపోవడం పట్ల లోకేశ్ ఆశ్చర్యానికి గురయ్యారు. పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా విద్యార్థులు ఎలా చదువుతారని అధికారులతో అన్నారు. తక్షణమే పాఠ్యపుస్తకాల పంపిణీ కి ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. కొత్తగా చేపట్టాల్సిన పనులతో పాటు గత ప్రభుత్వ హయాంలో అర్ధంతరంగా నిలిచిపోయిన ఫేజ్-2 పనులు, ఫేజ్-3 పనులన్నీ ఏడాదిలోగా పూర్తిచేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంపై అధికారులను లోకేశ్ ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం రుచిగా, నాణ్యతతో ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ అంబేద్కర్ కు లోకేశ్ సూచించారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఇతర రాష్ట్రాల్లో స్కూల్స్ శానిటేషన్ కు సంబంధించిన విధానాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు మారిన విద్యార్థుల సంఖ్య, అందుకు గల కారణాలను విశ్లేషించి సమగ్ర నివేదిక ఇవ్వాలని సమగ్ర శిక్ష అభియాన్ ఎస్పీడీని ఆదేశించారు. బడిలో చేరి మధ్యలో మానేసిన జనరల్ డ్రాప్ అవుట్స్ వివరాలు కూడా అందజేయాలని స్పష్టం చేశారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులకు పాఠశాల ఎంత దూరంలో అందుబాటులో ఉంది అనే వివరాలతో నివేదిక రూపొందించాలని కోరారు. గత ఐదేళ్లలో ఎన్ని పాఠశాలలు మూతపడ్డాయి, అందుకు గల కారణాలను కూడా తెలియజేయాలని అన్నారు. దేశంలోనే బెస్ట్ లైబ్రరీ మోడల్ ఎక్కడ ఉందో తెలుసుకుని, సమీక్ష చేసి అందుకు సంబంధించిన నోట్ ను కూడా అందజేయాలని లైబ్రరీస్ డైరెక్టర్ ను ఆదేశించారు. బైజూస్ కంటెంట్, ఐఎఫ్ బీ వినియోగం మీద సమగ్ర నోట్ ను సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీబీఎస్ఈ పాఠశాలల మీద సమగ్ర నోట్ తో పాటు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోయే 82 వేల మంది విద్యార్థులకు సంబంధించి ఏం చర్యలు తీసుకున్నారు, అదే విధంగా ఈ ఏడాది కాలంలో విద్యార్థులకు ఏ రకమైన శిక్షణ ఇవ్వాలో సమగ్ర నోట్ ఇవ్వాలని మంత్రి లోకేశ్ అధికారులకు నిర్దేశించారు. ఇక, గత టీడీపీ ప్రభుత్వంలో కొనుగోలు చేసి, ఆ తర్వాత ప్రభుత్వంలో మూలన పడేసిన సైకిళ్ల వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఇకపై ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరుగుతాయని లోకేశ్ స్పష్టం చేశారు. గతంలో తమ ప్రభుత్వం అమలు చేసిన పారదర్శక విధానాలను మళ్లీ తీసుకువస్తామని చెప్పారు. అదేవిధంగా పూర్తిస్థాయిలో కేంద్ర నిధులను వినియోగించుకునే విధంగా తగిన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ సౌరభ్ గౌర్, స్కూల్ ఇన్ ఫ్రా కమిషనర్ భాస్కర్ కాటమనేని, స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ అంబేద్కర్, వయోజన విద్య డైరెక్టర్ శ్రీమతి నిధి మీనా, పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ ప్రసన్న కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు...

## మొదటి పేజి తరువాయి

మొత్తం 20 మంది ఐఏఎస్‌లకు స్థాన చలనం కల్పిస్తూ.. శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఖమ్మం జిల్లాకు కలెక్టర్‌గా ముజామిల్ ఖాన్, నాగర్ కర్నూల్ జిల్లాకు సంతోష్, రాజన్న సిరిసిల్ల జిల్లాకు సందీప్ కుమార్ ఝా, కరీంనగర్ జిల్లాకు అనురాగ్ జయంతి, కామారెడ్డి జిల్లాకు ఆశీన్ సంగ్వాన్, కొత్తగూడెం భద్రాద్రి జిల్లాకు జితేష్ వి పాటిల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు రాహుల్ శర్మ, నారాయణ పేట్ జిల్లాకు సక్తా పట్నాయక్, హనుమకొండ జిల్లాకు ప్రావిణ్య, జగిత్యాల జిల్లాకు సత్య ప్రసాద్, మహబూబ్‌నగర్ జిల్లాకు విజియేంద్ర, మంచిర్యాల జిల్లాకు దీపక్, వికారాబాద్ జిల్లాకు ప్రతీక్ జైన్, నల్లగొండ జిల్లాకు నారాయణ రెడ్డి, వనపర్తి జిల్లాకు అదర్శ్ సురభి, సూర్యాపేటకు తేజస్ నంద్‌లాల్ పవార్, వరంగల్ జిల్లాకు సత్య శారదా దేవి, ములుగు జిల్లాకు దివాకర్, నిర్మల్ జిల్లాకు అభిలాష అభినవ్, పెద్దపల్లి కలెక్టర్‌గా కోయా శ్రీహర్షను నియమిస్తూ కాసేపటి క్రితం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు శ్రీకారం..!

## మొదటి పేజి తరువాయి

సెప్టెంబరు 21లోగా 203 క్యాంటీన్లు ప్రారంభించ`నున్నారు.పుర, నగరపాలక సంస్థల కమిషనర్లతో పాటు ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఇందులో భాగస్వాములను చేశారు. 2019లో ప్రారంభించిన క్యాంటీన్ల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి.. వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది. గతంలో మంజూరుచేసిన 203 క్యాంటీన్ భవనాల్లో 184 వరకు అప్పట్లో పూర్తయ్యాయి. పాత డిజైన్ మేరకు మిగిలిన వాటి నిర్మాణ పనులకు టెండర్లు పిలవాలని ప్రభుత్వం సూచించింది.

పునరుద్ధరణకు కార్యాచరణ ఇదే..

జూన్ 15: పట్టణ స్థానిక సంస్థల కమిషనర్లు తమ పరిధిలోని క్యాంటీన్లను పరిశీలించి భవనం తాజా పరిస్థితి, ఫర్నిచర్, ఐఓటీ (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) పరికరాలు, ఇతర అవసరాలపై ప్రాథమిక నివేదిక రూపొందించాలి. జూన్ 19: క్యాంటీన్ల పునరుద్ధరణకు పాత డిజైన్ ప్రకారం భవన నిర్మాణ పనులకు మున్సిపల్ ఇంజినీర్లు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో కలిసి కమిషనర్లు అంచనాలు సిద్ధం చేయాలి. జూన్ 30: ఇప్పటికీ భవన నిర్మాణాలు జరగని క్యాంటీన్లకు కొత్తగా పనులు చేపట్టేందుకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కమిషనర్లు స్థలాలను ఎంపికచేయాలి. క్యాంటీన్లలో నిర్వహిస్తున్న వార్డు సచివాలయాలను ఖాళీ చేయించి వాటికి ప్రత్యామ్నాయ భవనాలు చూడాలి. జులై 30: క్యాంటీన్లకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం సరఫరా చేసే ఏజెన్సీలను ఖరారు చేయాలి. ఐఓటీ పరికరాల సమీకరణ, క్యాంటీన్ల పర్యవేక్షణ, స్మార్ట్ బిల్లింగ్, విరాళాల నిర్వహణకు సాఫ్ట్వేర్ కోసం సంస్థలను ఖరారు చేయాలి. అగస్టు 10: క్యాంటీన్ భవన నిర్మాణ పనులు, కొత్తపరికరాలు, సాఫ్ట్వేర్ సమీకరణ, ఇతర మౌలిక సదుపాయాలకు ఏజెన్సీలతో చేసుకున్న ఒప్పందాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలి. అగస్టు 15: మిగిలిన క్యాంటీన్ భవనాల నిర్మాణ పనుల కోసం టెండర్లు పిలిచి గుత్తేదారు సంస్థలతో అగ్రిమెంట్ చేయాలి. తాగునీరు, విద్యుత్తు, ఇంటర్నెట్ సహా సదుపాయాలన్నీ కల్పించాలి. సెప్టెంబరు 21: పుర, నగరపాలక సంస్థల్లో 203 క్యాంటీన్లను సెప్టెంబరు 21లోగా ప్రారంభించాలి.

# మైక్రోసాఫ్ట్ విజయానికి భారతీయులే కారణం: బిల్ గేట్స్

## మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా బిల్ గేట్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మైక్రోసాఫ్ట్ ఈ స్థాయికి ఎదగడానికి భారతీయులే కారణమని అన్నారు. మైక్రోసాఫ్ట్ విజయవంతం కావడం వెనుక అనేకమంది అద్భుతమైన నిపుణులు ఉన్నారని, వారిలో అత్యధికులు భారత్ నుంచి వచ్చిన వారేనని వెల్లడించారు. భారతదేశంతో తనకు మొదటి నుంచి మంచి అనుబంధం ఉందని, మైక్రోసాఫ్ట్ స్థాపించాక భారత్ లో నైపుణ్యమున్న పట్టభద్రులను ఎంపిక చేసుకుని నియమించుకున్నామని గేట్స్ వెల్లడించారు. వారికి సియాటెల్ లో విధులు అప్పగించామని, వారు భారత్ తిరిగి వచ్చి మైక్రోసాఫ్ట్ డెవలప్ మెంట్ సెంటర్ స్థాపనలో కీలకపాత్ర పోషించారని వివరించారు. సత్య నాదెళ్ల కూడా భారత్ నుంచి వచ్చిన వారేనని, ఇప్పుడాయన మైక్రోసాఫ్ట్ లో అగ్రస్థానంలో ఉన్నారని బిల్ గేట్స్ తెలిపారు. ఐటీ రంగంలో తన కెరీర్ ప్రారంభంలో భారత్ తో ఉన్న అనుబంధం ఇప్పుడు కీలకంగా మారిందని పేర్కొన్నారు.

# మావోయిస్టులకు షాక్: భారీ ఎన్‌కౌంటర్‌లో 8మంది మావోయిస్టులు మృతి తెలంగాణాలోనూ అలెర్ట్!!

## మొదటి పేజి తరువాయి

ఇక ఎన్ కౌంటర్ లలోనూ భారీగా మావోయిస్ట్ పార్టీకి ప్రాణ నష్టం జరుగు తుంది. తాజాగా మళ్ళీ చత్తీస్ గడ్ లో భారీ ఎన్కౌంటర్ చోటుచేసుకుంది. నారాయణపూర్ జిల్లాలో పోలీసులకు నక్సలైట్లకు మధ్య జరిగిన ఎదురు కాల్పులలో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందారు.

భారీ ఎన్ కౌంటర్... 8మంది మావోల మృతి : రెండు రోజులుగా చత్తీస్ గడ్ లోని అబుజ్ మడ్ లో భద్రత దళాలకు, మావోయిస్టులకు మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఈ ఎన్కౌంటర్లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందగా, ఒక జవాన్ మృతి చెందినట్లు, మరో ఇద్దరికి గాయాలు అయినట్టు సమాచారం. నారాయణపూర్ జిల్లా అబుజ్ మడ్ ప్రాంతంలోనీ అటవీ ప్రాంతంలో డి ఆర్ జి,ఎస్ టిఎఫ్, కోబ్రా దళాలు సంయుక్తంగా నక్సల్స్ ఏరివేత ఆపరేషన్ చేపట్టాయి.

రెండు రోజుల నుండి భీకర పోరు : ఈ క్రమంలోనే పోలీసులకు నక్సలైట్లకు మధ్య ఎదురు జరిగాయి. ఇక ఈ విషయాన్ని బస్టర్ ఐజి సుందర్ రాజ్ ధృవీకరించారు. రెండు రోజుల నుండి ఎన్కౌంటర్ జరుగుతున్నట్టు అంతర్ జిల్లాల యాంటీ నక్సల్స్ దళాలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా, ఎదురు కాల్పులు మొదలైనట్టు ఆయన తెలిపారు. రెండు రోజులుగా జరుగుతున్న భీకర పోరులో మరణాలు పెరిగే అవకాశం లేకపోలేదు.

ఎన్ కౌంటర్ పై బస్తర్ ఐజీ ప్రకటన : నారాయణపూర్, కొండగావ్, దంతేవాడ, కాంకేర్ లోని డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ 53వ బెటాలియన్ కు చెందిన బలగాలు ఈ ఆపరేషన్ లో పాల్గొంటున్నట్టు బస్తర్ ఐజి వెల్లడించారు. అయితే ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్న క్రమంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. కాల్పుల తీవ్రతను బట్టి భారీగానే మావోయిస్టులు చనిపోయి ఉంటారని తెలుస్తోంది.

ఇటు తెలంగాణాలోనూ భద్రతా బలగాలు అలెర్ట్ : అయితే ఈ రోజు సాయంత్రానికల్లా ఈ ఎన్కౌంటర్ కి సంబంధించిన పూర్తి సమాచారం తెలిసే అవకాశం ఉంది. మరోవైపు చత్తీస్ గడ్ లో కొనసాగుతున్న ఎన్కౌంటర్ నేపథ్యంలో ఇటు తెలంగాణా ఛత్తీస్ గడ్ అటవీ ప్రాంతాలలోనూ భద్రతా దళాలు అప్రమత్తం అయ్యాయి. విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టాయి.

# మానవ-కేంద్రీకృత ఏఐ విధానం ద్వారా మెరుగైన భవిష్యత్తు

ఢిల్లీ:ఇటలీలో 'జీ7 సదస్సు 2024' వేదికపై భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలకమైన వ్యాఖ్యలు చేశారు. సామాజిక అసమానతలను తగ్గించేందుకు టెక్నాలజీ వినియోగంలో సహకారానికి ప్రయత్నాలు జరగాలని మోదీ శుక్రవారం పిలుపునిచ్చారు. టెక్నాలజీ ప్రయోజనాలను అందిపుచ్చుకుంటూనే సైబర్ సెక్యూరిటీ సవాళ్లపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మెరుగైన భవిష్యత్ నిర్మించేందుకు భారత్ 'మానవ-కేంద్రీకృత విధానం' కోసం పాటుపడుతోందని ఆయన చెప్పారు. జీ7 ఔట్‌రీచ్ సెషన్‌లో భాగంగా 'అందరికీ ఏఐ' అనే అంశంపై ప్రధాని మోదీ శుక్రవారం ఈ మేరకు కీలక ప్రసంగం చేశారు. సాంకేతికతను సృజనాత్మక ప్రయోజనాల కోసం వినియోగించాలని, విధ్వంసానికి కాదని మోదీ సూచించారు. సానుకూల ఫలితాలతో మాత్రమే సమ్మిళిత సమాజానికి పునాది వేయగలుగుతామని అభిలషించారు. కాగా ఏఐ ఆధారిత మానవ-కేంద్రీకృత విధానం రూపొందించిన మొదటి కొన్ని దేశాలలో భారత్ ఉందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై జాతీయ వ్యూహంలో భాగంగా ఈ ఏడాది ఏఐ మిషన్‌ను ప్రారంభించామని మోదీ ప్రస్తావించారు. సాంకేతికత ప్రయోజనాలు సమాజంలోని అన్ని మూలలకు చేరేలా ప్రపంచ వ్యాప్తంగా భాగస్వాములు అందరూ కృషి చేయాలని మోదీ పిలుపునిచ్చారు. టెక్నాలజీకి సంబంధించిన అత్యుత్తమ ఫలాలు అందరికీ చేరాలని అన్నారు. భవిష్యత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం పారదర్శకంగా, న్యాయంగా, సురక్షితంగా, గోప్యంగా, బాధ్యతాయుతంగా ఉండేలా అన్ని దేశాలు కలిసి పనిచేయాలని మోదీ సూచించారు. జీ20 అధ్యక్ష దేశంగా ఉన్న సమయంలో అంతర్జాతీయ పాలనలో ఏఐ పాలనను భారత్ నొక్కి చెప్పిందని ప్రస్తావించారు. ఇక ఎన్నికల ప్రక్రియలో టెక్నాలజీ వినియోగంపై కూడా మోదీ స్పందించారు. ఇటీవల ముగిసిన భారత లోక్‌సభ ఎన్నికలతో పాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించి ఎన్నికల ప్రక్రియలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఎంత పెద్ద ఎన్నికలైనా ఫలితాలను కొన్ని గంటల్లోనే ప్రకటించగలుతున్నారని ప్రస్తావించారు. ఇక భారత ప్రజలు వరుసగా మూడోసారి సేవ చేసే అవకాశం తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని మోదీ అన్నారు.

## మానుకోటలో ఉప ముఖ్యమంత్రి ఘనంగా పుట్టినరోజు వేడుకలు



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్ ): శనివారం ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గాతంలో భట్టి విక్రమార్క ప్రదాన ప్రతిపక్ష నేతగా ఉండీ తెలంగాణ కోసం ఎన్నో పోరాటాలు, జైలు పాలై, పాదయాత్రలు చేసి ప్రజలకు దగ్గరై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషిచేశారని జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శాగంటి సందీప్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎన్ఎస్యూఐ జిల్లా కమిటీ

## జూన్ 22న హెచ్.సి.ఏ ఆధ్వర్యంలో టాలెంట్ హంట్

### బి.అజయ్ సారథి రెడ్డి



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్ ): ఫాస్ట్ బౌలర్ల కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్.సి.ఏ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా టాలెంట్ హంట్ నిర్వహిస్తుందని మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఇన్చార్జి బి. అజయ్ సారధి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22న హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తుందికావున ఆసక్తి గల క్రీడాకారులు నేటి నుంచి తమ యొక్క పేర్లను హెచ్.సి.ఏ అధికారిక వెబ్ సైట్ (WWW. HyCricket.in) లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇందులో నమోదు చేసుకునే వారు గతంలో ఇండియా జట్టుకు కానీ, హైదరాబాద్ జట్టుకు గాని ఆడి ఉండకూడదన్నారు ఇది కేవలం కొత్త వారి కోసమేనని బి.అజయ్ సారధి రెడ్డి తెలిపారు. ఇంకా సమాచారం కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ మెతుకు కుమార్ 9885267524, తోట వినయ్ కుమార్ 9398364687 నెంబర్లకు ఫోన్ చేసి సమాధానం తెలుసుకోగలరు.

## బీజేపీ బూత్ అధ్యక్షుడికి ఘన సన్మానం



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్ ): పట్టణంలోని శివాజీ నగర్ లో గల బీజేపీ 221 పోలింగ్ బూత్ అధ్యక్షుడు అరిగెల రాకేష్ ను శనివారం వార్డు ప్రజలు ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మెట్ పల్లి పట్టణంలోని 221 పోలింగ్ బూత్ లో అత్యధిక మెజారిటీ (పోలైన ఓట్లు 766లో 616 (80.5%)ఓట్లు బీజేపీ) రావడంతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అత్యధిక ఓటింగ్ శాతంతో పట్టణంలోని 221 బూత్ నెం.1 స్థానంలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇంతటి ఘన విజయానికి కృషి చేసిన బూత్ అధ్యక్షులు అరిగెల రాకేష్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బూత్ అధ్యక్షుడు అరిగెల రాకేష్ మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి సహకరించిన కాలనీ వాసులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మిఠాయిలు పంపిణీ చేసి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఆకుల కార్తిక్, ఆకుల శంకర్, వినోద్, గంగాధర్, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్గీయ తంగిరాల ప్రభాకర్ రావు 10వ వర్ధంతిని పురస్కరించుకొని నివాళులర్పించిన టిడిపి నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ (గౌతమ్ న్యూస్ ): కాకాని నగర్, గాంధీ సెంటర్లో తంగిరాల ప్రభాకర్ రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నేతలు గాంధీ సెంటర్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన దేవినేని ఉమా, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కామెంట్స్ : నందిగామ ప్రాంతానికి దేవినేని వెంకటరమణ, తంగిరాల ప్రభాకర రావు రెండు కళ్ళు లాంటివారు అనునిత్యం ప్రజాసేవ కోసం పనిచేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు పిల్లలను చదివించమని తన జేబులో పది రూపాయలను తీసి ఇచ్చే మంచి మనిషి తంగిరాల ప్రభాకర రావు రమణ, ప్రభాకర రావు చూపిన మార్గం మనందరికీ మార్గదర్శకం తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యే కామెంట్స్ : సూర్యచంద్రులు, ఉన్నంతకాలం రమణ తంగిరాల ప్రభాకర్ రావు సేవలు మరువలేం నందిగామ తెలుగుదేశం పార్టీకి కంచుకోట ఒక్క ఛాన్స్ మాయలో పడి నందిగామలో పసుపు జెండాను కోల్పోయాం 2024 లో కూటమి నాయకులు, కార్యకర్తల కృషితో కూటమి జెండాను ఎగురవేశారు ఇదే ప్రభాకర రావు మనం అందించే నిజమైన నివాళి

## నందిగామలో అన్న క్యాంటీన్ పునః ప్రారంభం కాబోతుంది



నందిగామ (గౌతమ్ న్యూస్ ): వైసీపీ సర్కార్ 2019లో అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్ పక్కకు పెట్టింది. వాటిని తిరిగి కంటిన్యూ చేస్తానని ఎన్నికల ముందు చెప్పిన చంద్రబాబు.. ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నారు. అందులో ప్రధానమైనది అన్న క్యాంటీన్. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు పట్టెడు అన్నం పెట్టే ఉద్దేశంతో అప్పట్లో టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ప్రారంభించింది. 5 రూపాయిలకే పేదలకు, నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించింది. 5 ఏళ్ల పాటు ఈ కార్యక్రమం నిరాటంకంగా సాగింది. అయితే వైసీపీ అధికారంలోకి రాగానే ఈ కార్యక్రమాన్ని పక్కనపెట్టింది. ఇప్పుడు మళ్లీ టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో.. మళ్లీ అన్న క్యాంటీన్లు తెరుచుకోనున్నాయి

# పీఎం కిసాన్ పథకంలో లోపభూయిష్టం!!


## రైతుల పట్ల కేంద్రం చిన్న చూపు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్ ): దేశవ్యాప్తంగా రైతుల కోసం 2019 సంవత్సరంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పీఎం కిసాన్ పథకం రైతులకు శాపంగా మారింది, ఈ పథకంలో లోప భూష్టం




ఏర్పడిందని దేశవ్యాప్తంగా రైతులు ఆందోళన చెందుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు, కొన్ని లక్షల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్ ఉన్నప్పటికీ ప్రతి సంవత్సరం బడ్జెట్ సమావేశాల్లో రైతాంగానికి 20 లక్షల కోట్ల రూపాయల నిధులతో బడ్జెట్ ప్రవేశపెట్టి ఆ తర్వాత అంకెల గారడిగా బడ్జెట్ మొక్కుబడిగా ప్రవేశపెట్టి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి, పీఎం కిసాన్ పథకంలో రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలని అలాంటి వారికి మాత్రమే పిఎం కిసాన్ నిధులు జమ చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంది, కానీ ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో పీఎం కిసాన్ పథకం ద్వారా లక్షలాది మంది రైతులు ఆ పథకానికి నోచుకోలేకపోతున్నారు, ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం పట్ల అవగాహన లేకపోవడం అంతేగాక కేవలం రెండు వేల రూపాయలతో రైతులు జీవితాలు మారలేక అయ్యేది లేదు పోయేది లేదు పిఎం కిసాన్ నిధుల వల్ల రైతులకు ఏమాత్రం ఉపయోగం లేదని రైతులు ఆ పథకానికి దూరమైపోతున్నారు, వ్యవసాయ రంగాన్ని పట్ల రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తూ కేవలం రెండు వేల రూపాయలతో వ్యవసాయం కోసం పెట్టుబడి ఏ విధంగా పెట్టాలని






ఒక ఎరువుల బస్తా కూడా రెండు వేలకు రావడంలేదని రైతులు అంటున్నారు, పెరుగుతున్న ధరలకు అనుకూలంగా రైతులకు



ఎకరాకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న రైతు భరోసా మాదిరిగానే కేంద్ర ప్రభుత్వం కూడా ఎకరాకు 5000 రూపాయలు చెల్లించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, దేశవ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయల నిధులు 9 కోట్ల మంది రైతులకు పిఎం కిసాన్ ద్వారా సంవత్సరానికి మూడుసార్లు 2000 చొప్పున జమ చేస్తున్న ప్రభుత్వం ఈ పథకంలో సవా లక్ష ఆంక్షలు షరతులు పెట్టడం వల్ల రైతు ఈ పథకం పట్ల అంతగా ఆసక్తి చూపడం లేదని విమర్శలు వస్తున్నాయి, ఉపయోగం లేని పిఎం కిసాన్ పథకాన్ని వెంటనే రద్దుచేసి ప్రతి రైతుకు బ్యాంకులో నుంచి వడ్డీ లేని రుణాలు ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున పంట రుణం మంజూరు చేయాలని పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఎరువులు క్రిమిసంహారకమంతుల ధరలు తగ్గించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, ఇప్పటివరకు పీఎం కిసాన్ 17వ విడత డబ్బులు విడుదల కాకపోవడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం ఎన్నికల కోసం ఎన్నికల తర్వాత మళ్లీ అధికారంలోకి వస్తే పీఎం కిసాన్ నిధులు విడుదల చేయాలని బిజెప భావించి ఇప్పటివరకు నిధులు విడుదల చేయకపోవడం పట్ల రైతులు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు, ఈ పథకంలో మార్పులు చేసి ప్రతి రైతుకు అందే విధంగా కృషి చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు,

## నీట్ పరీక్షను వేంటనే రద్దు చేసి మళ్ళీ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలి

### ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షుడు - పేరుమాండ్ల చరణ్ గౌడ్

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్ ): నీట్ పరీక్ష పేపర్ లీకై విద్యార్థులకు అన్యాయం జరిగిన నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో అంబెద్కర్ సెంటర్ నుండి ఇందిరా గాంధీ సెంటర్



వరకు ర్యాలీగా వెళ్ళి రహదారిపై బైఠాయించి దర్నా మరియు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, మహబూబాబాద్ టౌన్ అధ్యక్షుడు బల్లెం చంటి మాట్లాడుతూ నీట్ పరీక్షను వేంటనే రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. విద్యార్థులందరు రాత్రింబవళ్ళు నిద్రలు తిండి మాని ఈ పరీక్ష రాశారన్నారు. ఈ నీట్ పరీక్ష పేపర్ లీక్ అయిన సందర్భంగా చాల





వరకు పెద, మధ్య తరగతి విద్యార్థులందరికీ తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన ప్రతి సారి తమ కల్లబొల్లి మాటలతో మోసాపూరితమైన హామీలతో విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. మెడికల్ పరీక్షల కోర్సులకు సంబంధించిన నీట్ పరీక్షలో చోటు చేసుకున్న అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కలిసి లక్షల విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. దీనికి ప్రధానమంత్రి మోడీ బాధ్యత వహించి ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజులలో ఎన్.ఎస్.యూ.ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల కోసం, నిరుద్యోగుల కోసం ఎన్.ఎస్.యూ.ఐ యొక్క పూర్తి మద్దతు ఉంటుందని ఎల్లప్పుడూ వారి సమస్యలపై పోరాడుతోనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షుడు రమేష్ నాయక్, మహబూబాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ చందు, మహబూబాబాద్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ సాయి రాజీవ్, కేసముద్రం మండల అధ్యక్షుడు తరుణ్ నాయక్, కేసముద్రం మండల వైస్ ప్రెసిడెంట్ యశ్వంత్, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా నాయకులు సతీష్ నాయక్ భరత్ సాయి కుమార్, విశ్వ తేజ, అజయ్ కుమార్, సాయి, ఉదయ్, ఇషాన్, ప్రశాంత్, వంశీ, రోషిత్, పండు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కు రైతుల ఎదురుచూపు!!

## పంట రుణాల కోసం వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్న రైతులు!!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్ ): రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర రైతాంగం వ్యవసాయ పెట్టుబడుల కోసం ఒకపక్క వడ్డీ వ్యాపారస్తం ఆశ్రయిస్తున్నారు, మరి కొంతమంది రైతులు బ్యాంకుల్లో పంట రుణాల కోసం తిరుగుతున్నప్పటికీ బ్యాంక్ అధికారులు రైతులకు పంట రుణాలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, గతంలో తీసుకున్న అప్పు చెల్లించాలని బ్యాంక్ అధికారులు రైతులను పీడిస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి, రెండు లక్షల రూపాయల పంట రుణ మాఫీ అయిన తర్వాత తిరిగి కొత్త పంటలను ఇస్తామని బ్యాంక్ అధికారులు తేల్చి చెప్పుతున్నారు, మరోపక్క గత్యంతరం లేక అధిక వడ్డీలకు అప్పు తెచ్చుకొని వ్యవసాయ పనులలో నిమగ్నమవుతున్నారు, రాష్ట్రంలో మొత్తం 65 లక్షల మంది రైతులకు గాను కోటి 45 లక్షల ఎకరాల భూములు వ్యవసాయానికి సిద్ధం చేసుకున్నారు, ప్రభుత్వం సకాలంలో రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం మూలంగా వ్యవసాయం పెట్టుబడులకు రైతులు అష్ట కష్టాలకు గురవుతున్నారని పలువురు







ఆవేదన ఆందోళన చెందుతున్నారు, వర్షాలు ముందుగానే పడుతున్నడంతో రైతులు వ్యవసాయ పొలాలలో విత్తనాలు వేసుకునే సమయం ఆసన్నమైంది, గత టిఆర్ఎస్ ప్రభుత్వం జూన్ నెలలో రైతు బంధు నిధులు సకాలంలో విడుదల చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పరస పేరుతోనా ఎకరాకు 7500 ఇస్తామని గత అసెంబ్లీ ఎన్నికలు ప్రకటించిన ప్రభుత్వం గత యాసంగి సీజన్లో రైతులకు పాత పద్ధతిలో కేవలం ఎగరపు 5వేల రూపాయలు మాత్రమే అది కూడా సీజన్ పూర్తయిన తర్వాత రైతులకు జమ చేసింది, సకాలంలో రైతులకు బట్టపిటబడి కోసం రైతు భరోసనిధులు మాట ఇచ్చిన ప్రకారం 7500 ఏకకాలంలో జమ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు, మళ్లీ పాత పద్ధతిలో ప్రభుత్వం ఇతరకు 5000 రూపాయలు చెల్లించడానికి చేస్తున్న ప్రయత్నం మానుకోవాలని రైతులు అప్పుల ఊబిలో చిక్కుకోకుండా ఆత్మహత్యలు చేసుకోకుండా ప్రభుత్వం తక్షణమే రైతు భరోసాని విడుదల చేయాలని అదేవిధంగా బ్యాంక్ లో నుంచి పంట రుణాలను సకాలంలో ఇప్పించాలని ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఇలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని రైతుబిడ్డ ఇస్తున్నారు,ఒకపక్క పెరుగుతున్న ధరలు కూలీల ఖర్చు యంత్రాల ఖర్చుతో రైతులు వ్యవసాయానికి మొగ్గుచూపకుండా గ్రామాలు వదిలి ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని అలాంటి వ్యవసాయాన్ని రంగాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు,

# తెలంగాణ క్రీడా పాఠశాలలలో

## 4 వ తరగతి ప్రవేశాల కొరకు మండల స్థాయి ఎంపికలు


### జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కే.సంజీవరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్** ): కొత్తగూడెం: తెలంగాణ క్రీడ ప్రాధికార సంస్థ మరియు తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం తెలంగాణ క్రీడ పాఠశాలలలో ప్రవేశాల కోసం మండల స్థాయిలో ఎంపికలు మండల విద్యాశాఖ అధికారి( ఎంఈఓ )ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తేదీ 21-06- 2024 నుండి 25-06- 2024 లోపు నిర్వహించబడును కావున తెలంగాణ క్రీడ పాఠశాలలలో నాలుగవ తరగతిలో ప్రవేశాల కొరకు సంబంధించిన మండల స్థాయి ఎంపికల వివరముల గురించి స్థానిక మండల విద్యాశాఖ అధికారి ని సంప్రదించగలరని కోరనైనది. మండల స్థాయి ఎంపికలకు హాజరవు బాల బాలికలు ఈ దిగువ తెలిపిన సర్టిఫికెట్స్ తప్పనిసరిగా తీసుకొని వెళ్ళవలెను. 1) ఆధార్ కార్డు ఒరిజినల్. 2) ప్రస్తుతము చదువుతున్న స్కూల్ నుండి పొందిన వయస్సు మరియు విద్యార్హత సర్టిఫికెట్. 3) ఎం ఆర్ ఓ/పంచాయత్/మున్సిపాలిటీ/కార్పొరేషన్ నుండి పొందిన పుట్టిన తేదీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్. 4) 3 వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్. 5) కమ్యూనిటీ సర్టిఫికెట్. 6) పాస్పోర్ట్ సైజు ఫోటోలు (10). మండల స్థాయిలో ఎంపిక అయిన బాల బాలికలకు జిల్లా స్థాయిలో ఎంపికలు నిర్వహించి రాష్ట్రస్థాయి ఎంపికలకు పంపించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెంజిల్లా యువజన మరియు క్రీడల అధికారి కే.సంజీవరావు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో అంబేద్కర్ నగర్ వాసి నవీన్ మృతి

### మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్** ): కొత్తగూడెం : చుంచుపల్లి మండలం, పెనగడప అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన ఇనుముల నవీన్ (35) శుక్రవారం రాత్రి చుంచుపల్లి బైపాస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. ప్రవేటు ట్రావెల్ బస్సు ఢీకొన్న ఘటనలో నవీన్ మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలని, యజమానికి కోల్పోయిన కుటుంబ సభ్యులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, కౌన్సిలర్లు యూసుఫ్, సత్యనారాయణచారి తదితరులు ఉన్నారు.

# ఘనంగా బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్** ): శనివారం రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం లో మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనారు. ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఏలూరి కోటేశ్వరరావు, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ భూక్యా చంద్రకళ, ఎస్ సి సెల్ జిల్లా కన్వీనర్ రసమళ్ళ నరసయ్య,మండల మహిళా అధ్యక్షురాలు కోరం మహాలక్ష్మి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు దాంతోజు నవీన్ కుమార్,జిల్లా నాయకులు ఈది గణేష్,కోరం చిట్టీబాబు, భూక్యా సర్దార్ నాయక్, బల్లెం ప్రకాష్,ఎనగంటి అర్జున్ రావు,ఏద లపల్లి బాబు, ధర్మ నాయక్,ఉండేటి దేవరాజు, తదితరులు పాలొగొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ఆకస్మికంగా

# తనిఖీ చేసిన హెచ్ఎం శ్రీనివాసరావు



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్** ): టేకులపల్లి మండలం గోలియా తండ పంచాయతీ పరిధిలోని ఉన్నత ప్రభుత్వ పాఠశాల కాంప్లెక్స్ పరిధి నందు ఉన్నటువంటి ఎంపీపీ ఎస్ బేతంపూడి, ఎంపీపీ ఎస్ వెంకట్య తండా పాఠశాలను ఆకస్మికంగా ప్రధాన ఉపాధ్యాయుడు మెరుగు శ్రీనివాస్ తనిఖీ చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు , యూనిఫాంలు అందజేయాలని ఆదేశించడం జరిగినది.ఎంపీపీ ఎస్ గోలియా తండ స్కూల్లో కూడా తనిఖీ చేయడం జరిగింది.

# రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి




టేకులపల్లి (**గౌతమ్ న్యూస్** ): వ్యవసాయానికి పెట్టుబడుల నిమిత్తం బ్యాంకులు స్కెల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరుతూ శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతులతో కలిసి బోడు ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతు కొత్తగా పోడు పట్టాలు, రెవిన్యూ పట్టాలు పొందిన రైతులకు రుణాలు వెంటనే మంజూరు చేయాలనీ స్కెల్ అఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు పంట సాగుకోసం రుణాలు ఇవ్వాల్సిన నిబంధనలు ఉన్నప్పటికి బ్యాంకురులు ఇవ్వడం లేదన్నారు... రుణాలు ఇవ్వకపోవడం, అందకపోవడం వల్ల ఎక్కువ వడ్డీకి ప్రవేట్ వ్యక్తుల దగ్గర తెస్తూ పెట్టుబడి అవసరాలు తీర్చుకుంటున్నారు అని అన్నారు తక్షణమే కొత్తపోడు, రెవిన్యూ పట్టా, రైతులకు రుణాలు ఇవ్వాలని...బ్యాంకు మేనేజర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు గారు, టీఆర్ఎస్ నాయకులు పి .వీరభద్రం, ఎట్టి, ప్రసాద్, బి . శివ, మోదులగూడెం, బర్లగూడెం రైతులు తదితరులు పాల్గొన్నారు,

# సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయం శంకుస్థాపన



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్** ): సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయము సంపత్ నగర్ లో శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యమాలకు కేంద్రబిందువైన ఆదివాసీలకు త లలో నాలుకల పనిచేసి పోడు భూములు. ఇతర సమస్యలు పరిష్కారంలో ముందు బాగాన నిలబడిన సిపిఐ యం ఎల్ న్యూడెమోక్రసీ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఒక పార్టీ కార్యాలయము అవసరమని భావించి శనివారం శంకుస్థాపన చేయటం జరిగిందని వారు అన్నారు .ఈ ప్రాంతంలో పేద ప్రజల కోసం ప్రధానంగా గిరిజన ప్రజల కోసం జీవితాంతం పనిచేసి ప్రాణాలర్పించిన చింతా లక్ష్మి ప్రాంతం కావడం ఈ ప్రాంతంలో ఇప్పటికీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఒక వేదిక అవసరమని ఈ ప్రాంతంలో న్యూ డెమోక్రసీ కార్యాలయం అవసరమని భావించి ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టామని ఈ యొక్క కార్యాలయముకు ప్రజలు .మేధావులు. విద్యార్థి యువజనలు సహాయ సహకారాలు అందించి ఈ కార్యాలయము పూర్తి కావడానికి ఆర్థికంగా హార్దికంగా సహకరించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూ లి సంఘం( ఏఐ కె ఎం ఎస్ )మండల అధ్యక్ష కార్యదర్శులు ఎట్టి నరసింహారావు. గుగులోతు రామచందర్ నాయకులు వినోద్ .సమ్మయ్య వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా వద్ద పారిశుధ్య పనులు



మెట్టుపల్లి (**గౌతమ్ న్యూస్** ): శనివారం రోజున మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రణవేణి సుజాత సత్యనారాయణ మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ ఆదేశాలతో సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా వెంకట్రావు పేట ఈద్గా వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగింది చైర్పర్సన్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ రోజు నమాజ్ కి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పారిశుధ్య పనులు తక్షణమే చేపట్టాలని బక్రీద్ పండుగ సామరస్యంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బక్రీద్ పండుగ శు భాకాంక్షలు తెలిపినారు ముజీబ్ నరసయ్య పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు

# నందిగామ నారాయణ ఈ - టెక్నో స్కూల్ లో

# ఘనంగా మంత్రి నారాయణ పుట్టినరోజు వేడుకలు



నందిగామ (**గౌతమ్ న్యూస్** ): ఎన్టీఆర్ జిల్లా నందిగామ నారాయణ ఈ - టెక్నో స్కూల్ లో మంత్రి నారాయణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి ఏజి.యం. హరీష్ , కేక్ కట్ చేసి మంత్రి నారాయణ వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏజి.యం.హరీష్ మాట్లాడుతూ నూతన మంత్రి వర్గం లో నారాయణ వారికి మంత్రి పదవి దక్కటం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజి.యం. హరీష్ , ఆర్.ఐ. పవన్ కుమార్, ప్రిన్సిపాల్ కుమార్ స్వామి,శివ రామకృష్ణ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

# జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

### మండల అధ్యక్షుడు వనమా గాంధీ



అన్నపురెడ్డిపల్లి(**గౌతమ్ న్యూస్** ): శనివారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన సెంటర్లో మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు పర్సా వెంకటి, బోడ పద్మ, ఇనుగంటి ప్రసాద్, దోసపాటి రాంబాబు, ఇనపనూరి జమలయ్య, రూంజా బుచ్చమ్మ, కల్లోజి నరసింహ, వీరబోయిన నాగేశ్వరరావు, రూంజా శ్రీను, వేముల సత్యనారాయణ, వనమా పూర్ణచంద్రరావు, కొత్త గుండ్ల మహేష్, ఎస్.కె మునా ఫ్, బొమ్మ కంటి మహేష్, గుజ్జా పూర్ణ,మద్ది కొమరయ్య, వేముల చంద్ర, కల్లోజి రాంబాబు, చిలుకూరి శ్రీనివాస్ రెడ్డి, గుంజ లక్ష్మయ్య, రేగులగడ్డ సురేష్, నీలం వెంకటేశ్వర్లు, తలారి బజారు, రుంజా ముత్యం, చీఫ్ నవీన్, కణితి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాలొగొన్నారు.




# గిరిజన బాలికను హత్య చేసిన వారిని శిక్షించాలి

### తెలంగాణ గిరిజన సంఘం.

### జిలా కార్యదర్శి హరి నాయక్ డిమాండ్ చేశారులి.

### దోషులను వెంటనే శిక్షించాలి.

### మైనర్ బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలి...




మరిపెడ (**గౌతమ్ న్యూస్** ): మహబూబాబాద్ జిల్లా, మరిపెడ బంగ్లా మండలం, ఎల్లంపేట గ్రామ పరిధిలో లక్ష్మీ తండా కు చెందిన నిరుపేద గిరిజన కుటుంబం హైదరాబాదుకి వలస



వచ్చింది. మియాపూర్ పరిధిలో ఏటిగడ్డ తండా దగ్గర నివాసం ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బానోత్ నరేష్ కుమార్తె బి. వసంత (12) సంవత్సరాలు తేదీ07.06.2024న ఉదయం చాక్లెట్ కోసమని కిరాణం దుకాణం కి వెళ్ళింది. అప్పటి నుంచి ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ చుట్టుపక్కల హైదరాబాదులో వెతికారు ఎక్కడ కనిపించలేదు చివరికి 14.6.2024 శుక్రవారం ఉదయం 9:30 కి ఆ ప్రాంతంలో ఉన్నటువంటి చెత్తకుప్పలు పాపను అత్యాచారం చేసి హత్య చేసి తగలబెట్టిన దృశ్యం కొంతమంది చూసి సమాచారమిచ్చారు. అప్పటికి పాప బతికి ఉందని ఉత్సాహముతో అక్కడికి వెళ్లిన తల్లిదండ్రులు శవమయి కనిపించడంతో అరణ్య రోధనాతో ఏడుపులు మొదలుపెట్టడంతో చుట్టుపక్కల వాళ్ళు గుమ్మిగూడారు. పాప మిగతా జీవితం పడి ఉండడంతో అయ్యో పాపం అని హితో బోధించారు. సరైన టైంలో పోలీసులు ప్రయత్నం చేసి ఉంటే తమ పాప బ్రతికి ఉండేదని వాళ్లు అన్నారు అక్కడ సీసీ కెమెరా లేవని నిర్లక్ష్యంతో సమాధానం చెప్పి వదిలించుకున్నారు. చివరికి తల్లిదండ్రులు మూఢనమ్మకంతో మంత్రాల దగ్గర సాములతో వెళ్లి తమ బాధను వెళ్ళబోసుకున్నారు. వారు మీ పాప బతికే ఉందని ఇతబోదన చేశారు తప్ప చివరికి పాప మిగలలేదు తక్షణమే వసంత కుటుంబానికి ఆర్థికంగా ఆదుకొని దుండగులను తక్షణమే పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని దానికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ నాయకులు కిషన్ నాయక్ దేవా నాయక్, గ్రామస్తులు అనిత, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలి

### సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై చంద్రశేఖర్




అన్నపురెడ్డిపల్లి(**గౌతమ్ న్యూస్** ): అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో లోని ముస్లిం సోదర, సోదరీమణులు బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణ జరుపుకోవాలని అన్నపురెడ్డిల్లి మండల ఎస్సైచావాలా చంద్రశేఖర్ తెలియపరిచారు. ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మత పెద్దలదే అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్ పి రోహిత్ రాజు ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ ప్రజలంతా ప్రశాంత వాతావరణం లో కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపు కోవాలని సూచించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరుభావంతో పండుగను జరుపుకోవాలని సూచించారు. మత విద్వేషాలకు సంబంధించి ఎక్కడైనా గొడవలు జరిగితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పండుగ సందర్భంగా ఎవరైనా బంధువుల ఇంటికి వెళ్తే ఇల్లలో ఉన్న బంగారపు వస్తువులు, డబ్బులు, తమ వెంట తీసుకోని వెళ్లాలని గ్రామాలలో గుర్తు తెలియని కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తూ కనిపిస్తే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

# అదుపుతప్పి సెంటర్లో ఉన్న షాపింగ్

# కాంప్లెక్స్ లోకి దూసుకు వెళ్లిన ట్రాక్టర్



అన్నపురెడ్డి పల్లి(**గౌతమ్ న్యూస్** ): అన్నపురెడ్డిపల్లి మండలంలో ప్రధాన సెంటర్ నందు




సవలం చందు అనే ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంగాతో మరియు అజాగ్రత్తగా ట్రాక్టర్ నడపగా అదుపుతప్పిన ట్రాక్టర్ సెంటర్లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లోకి దూసుకొని వెళ్లగా ఒక ద్విచక్ర వాహనం నుజ్జు అయినది ఈ ప్రమాదం లో ఒక కుట్టు మిషన్ మరియు బోర్డులు పూర్తిగా ధ్వంసం అయిపోయినాయి, కాగా ఆచంటి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు ప్రసాద్ ఏ ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నమ్మించి ఉడాయించిన వ్యాపారి నుండి

# డబ్బులు ఇప్పించాలని బాధితుల రాస్తారోకో



బయ్యారం (**గౌతమ్ న్యూస్** ): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో కిరాణా వ్యాపారి, రియల్ ఎస్టేట్ గా గత కొంత కాలంగా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ పేరు ఉండటంతో స్థానికులను నమ్మించి సుమారుగా రెఃడువందల మంది నుండిఅప్పులు ,వడ్డీ రూపంలో పలువురు నుండి సుమారుగా 20 కోట్ల రూపాయలు తీసుకొని ఉడాయించడంతో బాదితులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం బాధితులు మండల కేంద్రంలోని బస్టాండ్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైఠాయించారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 9 న కైరం కొండ గణేష్ ఎవరికి తెలియకుండా వెళ్లిపోవడంతో ఈ నోటా ఆనోటా స్థానికులు దగ్గర తీసుకున్న అప్పులు ఎక్కడ పోతాయని భావిస్తున్న సందర్భంలో కైరం కొండ గణేష్ ఈ నెల 13,14 తారీకుతో వడ్డీలకు అప్పులు ఇచ్చిన వారికి లాయర్ నోటీసులు ద్వారా 116 మందికి వాట్సప్ ఫోన్ నెంబర్ లకు నోటీసులు పంపించడం జరిగింది .దీనితో మరింత ఆందోళన గురైన బాధితులు రోడ్డుపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు వెంటనే కైరం కొండ గణేష్ వారి అన్న రమేష్ వెంటనే పోలీసు వారి అరెస్టు చేయాలని బాధితులకు న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.జిల్లా అధికారులు వెంటనే ఇక్కడికి రావాలని మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎస్ ఐ ఉపేందర్ కు సమాచారం రావడంతో తమ సిబ్బంది తో సంఘటన ప్రాంతానికి చేరుకొని రోడ్డుపై బైఠాయించిన బాధితులను సముదాయించి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని వారికి హామి ఇవ్వడంతో అక్కడి నుంచి పంపించి వేశారు


## సాకలి హుస్సేన్ ఇంటి ముందు సిమెంట్ రోడ్డును కొనసాగించాలని చేయు నిరసన అధికారుల హామీతో విరమణ




అన్నపురెడ్డిపల్లి(గౌతమ్ న్యూస్ ): మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలో ఓరుగంటి హుస్సేన్ ఇంటి ముందు రోడ్డు కావాలని మండల కేంద్రంలో గత మూడు రోజుల నుండి అన్నపురెడ్డిపల్లి మండల రజక వృత్తిదారుల మండల అధ్యక్షురాలు సాలికొండ శివకుమారి అధ్యక్షతన సంఘం నిరసన వ్యక్తం చేస్తూ అధికారులు స్పందించకపోతే శనివారం మండల కేంద్రంలో రొడ్డుపై బయట ఇంచటం జరిగింది ఇంటికి సిసి రోడ్ కావాలని నిరసన తెలియజేస్తుండగా సంఘటన స్థలానికి పోలీస్ సిబ్బంది చేరుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు రజక సంఘం జిల్లా అధ్యక్షులు రాంబాబు కార్యదర్శి ముసలయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల శ్రీను వెంకటేశ్వర్లు,భిక్షం,సత్యం,బుజ్జిబాబు,రామతులసి,రాజు,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా కు విశేష స్పందన

### జిల్లా ఉపాధి కల్పన అధికారి వేల్పుల విజేత.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : ఈ రోజు జిల్లా ఉపాధి కల్పనాధికారిణి ,భద్రాద్రి కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది . అపోలో ఫార్మసీ, సాయి అంజనా మోటార్స్ కంపెనీ లు పాల్గొన్నాయి .మొత్తం (220) మంది అభ్యర్థులు పాల్గొనగా వారిలో (102) మంది అభ్యర్థులు సెలెక్ట్ అయ్యారు ...వారిలో (92) మంది అపోలో ఫార్మసీ కి , (10) మంది సాయి అంజనా మోటార్స్ కి సెలెక్ట్ అయ్యారు ...సెలెక్ట్ అయిన వారికి వెంటనే నియామక పత్రాలు అందించారు. అభ్యర్థులు హాజరు కావడం , ఎక్కువ మంది ఉద్యోగాలు పొందడం సంతోషం గా ఉంది : విజేత వేల్పుల ,జిల్లా ఉపాధి కల్పనాధికారిణి. ఎన్నికల కోడ్ సందర్భం గా చాలా విరామ తర్వాత జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగింది...అయినప్పటికీ అభ్యర్థులు చాలా మంది పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషం గా ఉంది...ఇకపై ప్రతి నెల జాబ్ మేళా ఏర్పాటు చేసి అందరికీ ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తాం . తక్కువ టైమ్ లో జాబ్ మేళా ను ఏర్పాటు చేసినా , విశేషం గా వార్తను ప్రచురించిన పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు .

## బాలాజీ కళ్యాణ మహోత్సవం



అన్నపురెడ్డిపల్లి**(గౌతమ్ న్యూస్ ):** అన్నపురెడ్డి పల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ బాలాజీ




వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈరోజు శనివారం సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవం జరిగింది ఇట్టి కల్యాణానికి మన ఆలయాని కళ్యాణ మహోత్సవానికి భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు అలాగే కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది, కళ్యాణం తర్వాత అన్నదాన కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మేనేజర్ పివి రమణ ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి!!

### 16 మంది అరెస్ట్,నగదు స్వాధీనం

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** నాగర్కర్నూల్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని బిజినపల్లి మండలం వట్టెం గ్రామ శివారులో పేకాట స్థావరాలపై నాగర్కర్నూల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కనుక గౌడ్ తో పాటు బిజినపల్లి ఎస్సై నాగ శేఖర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎస్సై తోపాటు పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న నిందితులను అరెస్టు చేసి వారి దగ్గర నుంచి 1, 59 వేల 680 రూపాయల నగదు తో పాటు 16 మొబైల్స్ ఫోన్లు , రెండు కార్లు, ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు, నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ తో పాటు ఎస్సైలు పోలీసులు పేకాట స్థావరలపై దాడి నిర్వహించారు, ఈ సంఘటనలో కొంతమంది నిందితులు పరార్ లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు, పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించడం పట్ల నాగర్కర్నూల్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు,

## డిప్యూటీ సీఎం భట్టి జన్మదిన వేడుకలకు హాజరైన సొసైటీ చైర్మన్



బయ్యారం,**(గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం పురస్కరించుకొని బయ్యారం మండలం లోని రైతు సహకార సంఘము చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మంత్రి నివాసానికి చేరుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు కేక్ కట్ చెసి సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో బయ్యారం మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి, చెరుకు పల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వాసి స్వప్న కు తెలుగు సబ్జెక్టు లో పిహెచ్ డి



నర్సంపేట(గౌతమ్ న్యూస్ ): నర్సంపేట పట్టణం రాంనగర్ కు చెందిన పసుల స్వప్న తెలుగు సబ్జెక్టు లో పిహెచ్ డి పట్టా ను శనివారం అందుకున్నారు. రవి కంటి వసుందన్ వచనలు -సమగ్ర అధ్యయనం అనే శీర్షిక పై అధ్యయనం చేసినందుకు ఈ పిహెచ్ డి వచ్చింది. కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ వాకాటి కరుణ చేతుల మీదుగా శనివారం అందుకున్నారు. స్వప్న గతంలో 20 జాతీయ,అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొన్నారు. పలు రచనలు పబ్లికేషన్స్ కావడం జరిగింది. స్వప్న కు పి హెచ్ డి రావడం పట్ల పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## కుంభకోణంలో ప్రజాప్రతినిధులు కేంద్రంగా దర్యాప్తు!

### ఏసీబీతో పాటు రంగంలోకి ఈడీ
### మనీలాండరింగ్ అంశంపై కేసు నమోదు ఏసీబీ కేసు ఆధారంగా ఈసీఐఆర్
### సమగ్ర సమాచారం కోరుతూ గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంస్థ ఎండీకి లేఖ
### ఇప్పటికే 9 మంది అరెస్టు..

# బిగిస్తున్న గొర్రెల ఉచ్చు..



హైదరాబాద్ **(గౌతమ్ న్యూస్ ):** గొర్రెల పంపిణీ పథకం కుంభకోణంలో ప్రజాప్రతినిధులు కేంద్రంగా ఉచ్చు బిగుస్తోంది. ఒకవైపు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తు కొనసాగిస్తుండగా..మరోవైపు మనీలాండరింగ్ అంశంపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసు నమోదు చేసింది. కొనుగోలు చేసిన గొర్రెలనే మళ్లీ మళ్లీ కొన్నట్టు చూపడంతో పాటు ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై అప్పటి మంత్రి పేషీ కేంద్రంగా జరిగిన ఈ గోల్మాల్లో రూ.700 కోట్ల వరకు నిధులు దారి మళ్లినట్టు ఏసీబీ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించిన విషయం విదితమే. ఈ మొత్తం కుంభకోణంలో ఇప్పటివరకు ఏసీబీ అరెస్టు చేసిన అధికారుల విచారణతో పాటు మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు వేగవంతమైతే, ఈ మొత్తం వ్యవహారం వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారు? నిబంధనలు తుంగలోతొక్కి కోట్లాది రూపాయలప్రజాధనాన్ని దోచుకున్నదెవరనేది వెలుగులోకి వచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### పీఎంఎల్ఏ చట్టం కింద లేఖ

గొర్రెల పంపిణీ పథకంలో కోట్ల రూపాయలు పక్కదారి పట్టినట్టుగా ఏసీబీ దర్యాప్తులో ప్రాథమిక ఆధారాలు లభించడంతో.. ఈడీ అధికారులు ఈసీఐఆర్ (ఎన్ఫోర్స్మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్) నమోదు చేశారు. వెంటనే కేసు దర్యాప్తు కోసం అవసరమైన వివరాలు ఇవ్వాలంటూ తెలంగాణ గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంస్థ (టీజీఎస్ డీసీఎఫ్ఎల్) ఎండీకి లేఖ రాశారు. మొత్తం తొమ్మిది అంశాలకు సంబంధించిన సమాచారం కోరారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) సెక్షన్ 54 కింద లేఖ రాసిన ఈడీ హైదరాబాద్ జోనల్ కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ మాగిమై అరోకియారాజ్.. కోరిన సమాచారాన్ని అత్యవసరంగా పరిగణించి అందజేయాలని సూచించారు. ఈ కుంభకోణంపై కేసు నమోదు చేయడం, ఆ వెంటనే వివరాలు కోరుతూ సంబంధిత శాఖకు లేఖ రాయడంతో ఈ కేసులో ఈడీ దూకుడు మీద ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### లబ్ధిదారుల పేర్ల నుంచి చెక్కుల దాకా..

తెలంగాణలో ఈ పథకం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఈ ఏడాది జూన్ 11 మధ్యకాలానికి సంబంధించిన పూర్తి వివరాలు ఈడీ అధికారులు కోరారు. జిల్లాల వారీగా లబ్దిదారుల పేర్లు, చిరునామాలు, ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాల వివరాలు, టీఎస్డీసీఎఫ్ఎల్ ద్వారా పంపిణీ అయిన చెక్కుల పూర్తి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ మొత్తం కుంభకోణంలో కీలకమైన గొర్రెల రవాణా కాంట్రాక్టుదారుల వివరాలు, వారికి జరిగిన చెల్లింపులు, గొర్రెల దాణా కొనుగోలు వివరాలు కూడా ఈడీ కోరింది. అంతర్గతంగా జరిగిన అవినీతికి సంబంధించి అదనపు వివరాలు ఏమైనా ఉంటే ఇవ్వాలని లేఖలో సూచించారు.

### ఆ ఇద్దరూ చెప్పే విషయాలే కీలకం!

గత ప్రభుత్వ హయాంలో అమలైన గొర్రెల పంపిణీ పథకం కుంభకోణం కేసులో ఏసీబీ అధికారులు ఇప్పటివరకు 9 మందిని అరెస్టు చేశారు. గొర్రెలను విక్రయించినా తమకు డబ్బులు ఇవ్వలేదని, తమ పేరిట ఎవరో డబ్బులు తీసుకున్నారంటూ ఏపీ రైతుల ఫిర్యాదు చేయడంతో మొదటిసారిగా ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరిలో కామారెడ్డి జిల్లా ఏరియా వెటర్నరీ హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ డా.రవి, మేడ్చల్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్య కేశవ సాయి, రంగారెడ్డి జిల్లా గ్రౌండ్ వాటర్ ఆఫీసర్ పసుల రఘుపతిరెడ్డి, నల్లగొండ వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్ సంగు గణేష్లను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత మార్చిలో పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ పి. కృష్ణయ్యలను అదుపులోకి తీసుకున్నారు. తదనంతరం ఈ మొత్తం వ్యవహారంలో కీలకమైన తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ సీఈఓ, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంస్థ మాజీ ఎండీ సబావత్ రాంచందర్, అప్పటి పశుసంవర్ధ శాఖ మంత్రి దగ్గర ఓఎస్డీగా పనిచేసిన గుండమరాజు కల్యాణ్కుమార్ల అరెస్టుతో ఈ కేసు కీలక మలుపు తిరిగింది. రాంచందర్, కల్యాణ్కుమార్లను కస్టడీకి తీసుకుని ఈ నెల 10 నుంచి 13 వరకు ఏసీబీ అధికారులు విచారించారు. దీంతో వారు ఏసీబీకి ఏం చెప్పారన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

### ఇంకా ఎవరెవరున్నారనే దిశగా దర్యాప్తు

ఈ మొత్తం కుంభకోణంలో ఈ ఇద్దరే కీలకంగా పనిచేశారా? ఇంకా ఎవరైనా వీరిద్దరికీ ఆదేశాలు ఇచ్చారా? అప్పటి మంత్రి పేషీలో ఇంకెవరెవరు ఉన్నారు? గొర్రెల కొనుగోలుకు ఎంతమంది బ్రోకర్లు పనిచేశారు? అన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. మొదటి నుంచి ప్రచారం జరుగుతున్నట్టుగా గొర్రెల పంపిణీ పథకం కొనుగోల్ మాల్ వ్యవహారాలకు సంబంధించి బ్రోకర్లు ప్రత్యేక సమావేశాలు పెట్టుకోవడం, ఒక్కో యూనిటు రూ.20 వేలు చేతులు మారినట్టు, ఒకసారి కొనుగోలు చేసిన గొర్రెల యూనిట్నే మళ్లీ మళ్లీ కొనుగోలు చేసినట్టు చూపిస్తూ బిల్లులు పెట్టడం..గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కృష్ణా జిల్లాల నుంచి గొర్రెల కొనుగోలు చేయడంలో జరిగిన అక్రమాలు, పశుసంవర్ధకశాఖ లోని ఉద్యోగ సంఘాల నాయకులకు ఇందులో ఉన్న పాత్ర తదితర వివరాలు బహిర్గతం కావచ్చని అంటున్నారు. పరారీలో ఉన్న కాంట్రాక్టర్లు మొయినుద్దీన్, అతడి కుమారుడు ఇక్రమ్ పట్టుబడితే మరికొన్ని కొత్త కోణాలు వెలుగులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు

## 29వ సారి రక్తదానం చేసిన యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వ్యవస్థాపక అధ్యక్షులు




వరంగల్**(గౌతమ్ న్యూస్ ):** బ్లడ్ డోనర్ మరియు మోటివేటర్,మరియు యువనేతాజీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఈరోజు రక్తదానం చేయడం జరిగింది. వరంగల్ లోని ఎంజీఎం బ్లడ్ బ్యాంకులో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపులో 29వ సారి రక్తదానం చేయడం జరిగింది. అనంతరం కేఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, ఎంజీఎం రక్తనిధి కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆశాదేవి, ఆర్ ఎం వో లు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ అభిలాష్ ల చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. తను రక్తదానం చేయడంతో పాటు ఎంతో మందిచే రక్తదానం చేయించడంతో పాటు అనేక అనాథ(శ్రమాలు మరియు వృద్ధాశ్రమాలలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయించడం, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం చేసిన కొత్తకొండ అరుణ్ కుమార్ ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , బొట్టు కమలాకర్ , మునిగాల రాము , అలువాల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , ఎస్.కె ముస్తఫా , గొల్లపల్లి శివకుమార్ , నవీన్ , వేణు తదితరులు పాల్గొన్నారు.

## జంతు వధ ఆపాలంటూ పోలీసులకు తెలంగాణ హైకోర్టు ఆదేశం




హైదరాబాద్ **(గౌతమ్ న్యూస్ ):** బక్రీద్ పండగ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు గోవులను తరలించకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. జంతు వధ చట్టం పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు హైకోర్టుకు ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. మూడు కమిషనరేట్ల పరిధిలో 150చెక్పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే గోవుల తరలింపుపై 60 కేసులు నమోదు చేసినట్లు హైకోర్టుకు న్యాయవాది తెలిపారు. ఎవరైనా జంతువుల అక్రమ వధకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

## సెవెన్ హార్ట్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ తయారీ




కామారెడ్డి ,**(గౌతమ్ న్యూస్ ):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ సెవెన్ హార్ట్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో చిన్న మల్లారెడ్డి గ్రామంలో సీడ్ బాల్స్ తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ఫౌండర్ జీవన్ నాయక్ పాల్గొని సీట్ బాల్ తయారీ గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని సీడ్ బాల్స్ తయారీ చేయడం జరిగిందని, త్వరలో ఈ సీడ్ బాల్స్ ను అటవీ ప్రాంతాల్లో వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రతినిధులు పవన్ కళ్యాణ్, మౌనిక, సమీనా, పూజా, శ్రీను, మహిళలు పాల్గొన్నారు.

## మంత్రి దుదిల్లా శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



కమాన్పూర్**(గౌతమ్ న్యూస్ ):** పెద్దపెల్లి జిల్లా కమాన్పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఐటీ శాఖ , అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి, దుదిల్ల శ్రీధర్ బాబు కోక కోలా కంపెనీతో



ఒప్పందం కుదుర్చుకొని ఇండియాకు తిరిగి వస్తున్న సందర్భంగా వారి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉపాధి మార్గాన్ని చూపించడానికి మంత్రి శ్రీధర్ బాబు తన వంతు బాధ్యతగా నిర్వహిస్తున్నారన్నారు. కోక కోలా కంపెనీ తో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. యురుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాండ్ల మోహన్ ,మల్యాల రామచంద్ర గౌడ్, ఎండి ముస్తాక్ ,రంవతకు ఆదర్శంగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు గు సత్యం ,మల్యాల తిరుపతి , నగునూరి నరసయ్య కాంగ్రెస్ యువ నాయకులు పాల్గొన్నారు.

## వెయిటింగ్ లిస్టులకు స్వస్తి.. ఎప్పటినుంచంటే..!





రైల్వే ప్రయాణమంటే ఎలా ఉంటుందో చాలా మందికి అనుభవమే. కిక్కిరిసిన ప్రయాణికులు.. డోర్ల దగ్గర వ్రేలాడడం వంటి సీన్లు కనిపిస్తుంటాయి. జనరల్ బోగీల్లో కనీసం నిలబడేందుకు కూడా చోటు లేక ఇబ్బందులు పడుతుంటారు. ప్రస్తుతం రైల్వే వ్యవస్థలో జనరల్కు.. రిజర్వేషన్కు పెద్ద తేడా ఏమి ఉండడం లేదు. జనరల్ ప్యాసింజర్స్ కూడా రిజర్వేషన్ బోగీల్లోకి ఎక్కేసి ప్రయాణం చేస్తున్నారు. దీంతో రిజర్వేషన్ ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పూర్వ కాలం నుంచి ఉన్న ట్రైన్లే ఇప్పుడు నడుస్తున్నాయి. కొత్తగా రైళ్లు పెంచకపోవడం.. జనరల్ బోగీలు తగ్గించడం.. ఆ మధ్య కోవిడ్ సందర్భంగా కొన్ని రైళ్లు ఆపేయడంతో ప్రయాణికుల కష్టాలు మరింత తీవ్రం అయ్యాయి. ఇక ఎమర్జెన్సీ ప్రయాణికుల ఇబ్బందులు ఎవరికీ చెప్పుకోనక్కర్లేదు. అప్పటికప్పుడు రిజర్వేషన్ చేయించుకుందామంటే చాంతాడంతా వెయింటింగ్ లిస్ట్.. తప్పని పరిస్థితుల్లో ప్రయాణం చేయాలంటే లేనిపోని కష్టాలు తెచ్చుకోవడం జరుగుతుంటుంది. నాలుగు నెలల ముందుగానో.. లేదంటే మూడు నెలల ముందుగానో రిజర్వేషన్ చేసుకుంటేనే తప్ప సీట్లు దొరకని పరిస్థితులు నేటి రైల్వే వ్యవస్థలో దర్శనమిస్తున్నాయి. అయితే ఇలాంటి కష్టాలకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు కేంద్ర రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది. ఈ ఏడాది వేసవి కాలంలో అదనంగా నాలుగు కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణం చేసినట్లుగా రైల్వే శాఖ గుర్తించింది. రిజర్వేషన్ చేయించుకుందామంటే సీట్లు దొరకని పరిస్థితులు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రజలు ప్రయాణాలు సాగించారు. ఈ నేపథ్యంలో వెయిటింగ్ లిస్టుకు స్వస్తి పలకాలని రైల్వే శాఖ భావిస్తోంది. ఇందులో భాగంగా 2031-32 నాటికి ఆ సమస్యను పరిష్కరించాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించింది. ప్రయాణికులందరూ 2032 నాటికి వెయిటింగ్ లేకుండా సీట్లు పొందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రైల్వేశాఖ పేర్కొంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో భద్రతా మరియు మౌలిక సదుపాయాలపై రాజీ పడొద్దని రైల్వేమంత్రి అధికారులకు సూచించారు. అలాగే వేసవిలో ఏసీలు, ఫ్యాన్లులు, వాటర్ కూలర్లు అందుబాటులో ఉండేలా ప్లాన్ చేయాలని ఆదేశించారు. అలాగే రైళ్ల సమయపాలన, ప్రయాణికుల సౌకర్యాల దృష్టి పెట్టాలని రైల్వేమంత్రి సూచించారు.

## సీఐడీ విచారణకు హాజరుకానున్న యడ్యూరప్ప..



తనపై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి విచారణ నిమిత్తం జూన్ 17వ తేదీన సిఐడి ముందు హాజరవుతానని బీజేపీ సీనియర్ నాయకుడు బిఎస్ యడ్యూరప్ప జూన్ 15 శనివారం తెలిపారు. తనపై కుట్రలకు పాల్పడుతున్న వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మాజీ సీఎం బెంగళూరులో అన్నారు. పోక్సో కేసుకు సంబంధించి యడ్యూరప్పను అరెస్టు చేయకుండా కర్ణాటక హైకోర్టు శుక్రవారం సీఐడీని నిలువరించింది. ఈ కేసును విచారిస్తున్న సీఐడీ ఎదుట జూన్ 17న హాజరుకావాలని బీజేపీ సీనియర్ నేతను కోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా యడియూరప్ప మాట్లాడుతూ.. నేను ముందుగా నిర్ణయించిన కార్యక్రమం కోసం ఢిల్లీ వెళ్లాను. జూన్ 17న విచారణకు హాజరవుతానని లిఖితపూర్వకంగా తెలియజేశాను. సీఐడీ అరెస్టు నిలుపుదల చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. నేను సోమవారం విచారణకు హాజరవుతున్నాను. అనవసరంగా కొందరు గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించారు. నేను ఎవరినీ నిందించదలచుకోలేదు. వాస్తవం అందరికీ తెలుసని ఆయన అన్నారు. కుట్రలకు పాల్పడే వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ ఏడాది మార్చి 14న బాలల లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం (పోక్సో) కింద నమోదైన కేసులో యడ్యూరప్పపై కోర్టు గురువారం నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. బుధవారం ఆయన విచారణకు హాజరుకాకపోవడంతో సిఐడి ప్రత్యేక దర్యాప్తు బృందం అతనిపై అరెస్ట్ వారెంట్‌ను కోరుతూ ఫస్ట్ ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఆశ్రయించింది. ఈ విషయంలో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.., యడ్యూరప్ప తన కుమార్తెను వేధించాడని ఆరోపించిన 17 ఏళ్ల బాలిక తల్లి ఫిర్యాదు ఆధారంగా పోక్సో చట్టం, ఐపీసీ సెక్షన్ 354 %ూ% (లైంగిక వేధింపులు) కింద కేసు నమోదు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2న బెంగళూరు లోని డాలర్స్ కాలనీలోని తన నివాసంలో ఈ సంఘటన జరిగినిదని అభియోగం. ఈ అభియోగాన్ని యడియూరప్ప కొట్టిపారేసారు. ఈ కేసుపై తాను న్యాయపరంగా పోరాడతానని చెప్పారు. ముందస్తు బెయిల్‌ను కోరుతూ, ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆయన హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. ఆయనపై అభియోగాలు మోపిన బాధితురాలి తల్లి ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతూ గత నెలలో ఇక్కడ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించారు. మార్చి 14న కేసు నమోదు చేసినప్పటికీ దర్యాప్తులో ఎలాంటి పురోగతి లేదని బాధితురాలి సోదరుడు ఈ వారం ప్రారంభంలో కోర్టును ఆశ్రయించారు. దింతో యడ్యూరప్పను అరెస్టు చేసి విచారించేలా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోర్టును కోరారు. మార్చిలో సదాశివనగర్ పోలీసులు కేసు నమోదు చేయడంతో, తదుపరి విచారణ కోసం సీఐడీకి బదిలీ చేస్తూ కర్ణాటక డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అలోక్ మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో ఏప్రిల్‌లో యడ్యూరప్పను కార్యాలయానికి పిలిపించి సిఐడి వాయిస్ శాంపిల్ ను సేకరించింది.

## గుడ్‌న్యూస్.. పీఎం కిసాన్ డబ్బులు విడుదల తేదీ ఖరారు



రైతులకు పంట పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రూ.6వేలు ఇస్తున్న విషయం తెలిసిందే. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగానే వెంటనే పీఎం కిసాన్ డబ్బులు పడతాయని చెప్పారు. ఈ మేరకు పీఎం కిసాన్ 17వ విడుత డబ్బులు ఎప్పుడు ఖాతాల్లో పడతాయా అని రైతులు ఎదురు చూస్తున్నారు. వారికి కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ నెల 18వ తేదీన రూ.2వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ అవుతాయని అధికారులు వెల్లడించారు. కాగా.. ఉత్తర్ ప్రదేశ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 18న పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా ఈ డబ్బులను మోదీ విడుదల చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ విషయాలను వెల్లడించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్రం పీఎం కిసాన్ పథకం తీసుకొచ్చిందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చెప్పారు. మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఆయన చెప్పారు. పదేళ్లలో వ్యవసాయ రంగం బలోపేతానికి మోదీ అనేక నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ఇక ఇప్పుడు కూడా ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలి సంతకం పీఎం కిసాన్ నిధులపైనే పెట్టడం ఇందుకు నిదర్శనం అని శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. కాగా.. ఈ పథకం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు రూ.3.04 లక్షల కోట్లును అర్హులైన వారికి అందించామని ఆయన వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ పీఎం కిసాన్ పథకాన్ని 2018 నుంచి ఈ పథకం అమలుచేస్తున్నారు. దీనికింద అర్హులైన రైతులకు మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున ఏటా రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తున్నారు. ఈ పథకంతో 9.3 కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు.

## జగన్ ఓటమిపై రాజాసింగ్ షాకింగ్ కామెంట్స్



ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏపీలో టీడీపీ కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. 175 అసెంబ్లీ స్థానాలకు గానూ ఏకంగా 164 ఎమ్మెల్యే సీట్లును కైవసం చేసుకుంది. ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో 151 స్థానాలను కైవవం చేసుకున్న వైసీపీ ఈసారి కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. అధికార వైసీపీ కేవలం 11 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. వైసీపీ కీలక నేతలు, మంత్రులు ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోవడం జరిగింది. 11 సీట్లలో మాత్రమే విజయం సాధించి ప్రతిపక్ష హోదా కూడా సాధించలేకపోయింది. నాలుగు పార్లమెంట్ స్థానాలకు మాత్రమే ఆ పార్టీ పరిమితం అయింది. ప్రభుత్వ వ్యతిరేకత, ప్రజా ఆగ్రహంతో వైసీపీ కంచుకోటలు కూడా బద్దలైయ్యాయి. ఊహించని రీతిలో వైసీపీ ఓటమి పాలుకావడం రెండు తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.తెలంగాణ బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు సైతం తిరిగి జగన్ విజయం సాధిస్తారని చెప్పడం జరిగింది. అయితే ఎవరూ ఊహించని రీతిలో జగన్ దారుణంగా ఓడిపోయారు. తాజాగా జగన్ ఓటమిపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు.జగన్ ఓటమి గురించి ఆయన శనివారం తన అధికారిక ఎక్స్‌లో ఓ వీడియోను విడుదల చేశారు. ఏపీలో వైసీపీ ఓటమిని ఉద్దేశించి మాట్లాడుతూ.. కన్వర్టెడ్ క్రిస్టియన్ జగన్ అధికారంలోకి రాగానే హిందూ ధర్మానికి తీవ్ర నష్టం చేశారని ఆరోపించారు. జగన్ అధికారంలోకి రాగానే ప్రాచీన దేవాలయాలపై దాడులు చేశారని ఆయన చెప్పుకొచ్చారు. ముఖ్యంగా తిరుమలలో అన్యమతస్తులకు ఉద్యోగాలు ఇవ్వడం, కన్వర్టెడ్ క్రిస్టియన్‌ను టీటీడీ చైర్మన్‌గా నియమించడం జగన్ చేసిన మొదటి తప్పుగా ఆయన అభివర్ణించారు. జగన్ హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీశారని.. మాంసం, మందు కూడా కొండపైకి తరలించారని రాజాసింగ్ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవ్వని గమనించిన ఏపీ ప్రజలు జగన్ పాలనలో ఆంధ్ర సురక్షితంగా ఉండదని భావించి ఆయన్ను ఓడించారని రాజాసింగ్ తెలిపారు. ఏపీలో ఉన్న ప్రాచీన దేవాలయాల్లో హిందూ ధర్మాన్నే ప్రచారం చేసేలా చూడాలన్నారు. హిందువులకు మాత్రమే ఆలయాల్లో ఉద్యోగాలు, చైర్మన్, బోర్డు మెంబర్లు ఇవ్వాలని ఈ సందర్భంగా రాజాసింగ్ డిమాండ్ చేశారు.

## రూ.20 వేల కోట్లు విడుదల.. ఎప్పుడంటే..



న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 18న వారణాసి లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీమ్ 17వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.20,000 కోట్లు విడుదల చేయదలనున్నారు. అనంతరం 30,000 సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకు కు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారు. శనివారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సమన్వయంతో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నరేంద్రమోదీ జూన్ 10న మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తూ పీఎం కిసాన్ నిధి 17వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.20,000 కోట్లు విడుదల చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తద్వారా 9.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. 2019 ఫిబ్రవరిలో ప్రారంభించిన ఈ పథకం కింద రైతుల ఆధార్ సీడెడ్ బ్యాంక్ అకౌంట్లకు నేరుగా రూ.6,000 వార్షిక మొత్తంగా జమ అవుతుంది. ఒక్కో ఇన్‌స్టాల్‌కు రూ.2,000 చొప్పున మూడు ఇన్‌స్టాల్‌మెంట్స్‌గా ఈ మొత్తాన్ని జమచేస్తారు. వారణాసి ఈవెంట్‌లో 2.5 కోట్ల మంది రైతులు కాగా, 17వ ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.20,000 కోట్లు విడుదల చేసే కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 2.5 కోట్ల మంది రైతులు పాల్గొంటారని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. వారణాసిలో ప్రధాని 'సింగిల్ క్లిక్'తో బటన్ నొక్కిన వెంటనే 9.26 కోట్ల మంది రైతు లబ్ధిదారులకు ఆ మొత్తం చేరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులను చైతన్యవంతులను చేసేందుకు దేశవ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన్ కేంద్రాలు, లక్షకు పైగా ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లు పాల్గొంటాయని మంత్రి తెలిపారు.

# గ్రహాంతరవాసుల సీక్రెట్స్ రష్యా, యూఎస్ ఎందుకు దాస్తున్నాయి..



గ్రహాంతర వాసులు ఉన్నారా? లేరా? అన్న అంశంపై దశాబ్దాలుగా పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రత్యేకించి అగ్రరాజ్యం అమెరికాతో పాటు రష్యాలో ఎందరో పరిశోధకులు గ్రహాంతరవాసుల విషయంలో ఆసక్తికర పరిణామాలకు సాక్షులుగా ఉన్నారు. గ్రహాంతర వాసులు కొన్నేళ్ల క్రితం వరకు అయితే కేవలం ఊహాజనితమైన జీవులు. కానీ కొన్ని పరిశోధనల్లోనూ...కొందరి అనుభవాల్లోనూ చోటు చేసుకున్న ఘటనలను పరిశీలిస్తే గ్రహాంతర వాసులు కచ్చితంగా ఉన్నారని తెలుస్తోంది. అగ్రరాజ్యాలు మాత్రం గ్రహాంతర వాసులకు సంబంధించిన సమాచారాన్ని ఎందుకో దాచి పెడుతున్నాయంటున్నారు పరిశోధకులు. ఈ విషయంలో అమెరికా, రష్యా రెండూ దొందూ దొందే అంటున్నారు వారు.

### పదిహేనేళ్ల క్రితం నాటి మాట..

రష్యాలో గ్రహాంతర వాసులను ప్రత్యక్షంగా చూసిన నేవీ అధికారులు ఓ నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. అయితే ఇంత వరకు రష్యాలోని పుతిన్ ప్రభుత్వం దాన్ని బయట పెట్టలేదు. అయితే కొందరు అధికారుల ద్వారా అసలు విషయం లీక్ కావడంతో యుఎఫ్‌వో(అన్ ఐడెంటిఫైడ్‌ఫ్లైయింగ్ ఆబ్జెక్ట్స్)లపై పరిశోధనలు చేస్తున్నవారికి కావల్సినంత మేత దొరికినట్లయ్యింది.

### అసలేం జరిగిదంటే..

2009 జులైలో రష్యా నావికాదళానికి చెందిన ఓ సబ్ మెరైన్ సాగర గర్భంలో ప్రయాణిస్తోంది. హఠాత్తుగా డిస్క్ ఆకారంలో ఉన్న ఆరు వస్తువులు అత్యంత వేగంగా సబ్ మెరైన్ పక్కనుంచి వెళ్లడాన్ని దాని పైలట్ గమనించాడు. అవి నీటి గర్భంలో గంటకు 256 మైళ్ల వేగంతో దూసుకుపోవడాన్ని గమనించి సబ్ మెరైన్ పైలట్ ఆశ్చర్యపోయాడు. సబ్ మెరైన్ లోని ఇతర సిబ్బందికి విషయం చెప్పాడు. ఆ ఆకారాలు ఎక్కడి నుంచి వచ్చాయి? అవి ఎవరివి? శత్రుసేనలవా? అని వారు కంగారు పడ్డారు. ఆ ఆరు డిస్క్ లు విష్ణు చక్రాల్లా గిర గిరా తిరుగుతూ ముందుకు దూసుకుపోతున్నాయి. అవి ఏవైనా వాహనాలా? కొత్త రకం సబ్ మెరైన్ లా? అని వారు తమలో తాము ప్రశ్నించుకున్నారు. అవి మరోసారి సబ్ మెరైన్ కు సమీపం నుంచి దూసుకుపోయాయి. పైలట్ లో భయం మొదలైంది. ఎందుకొచ్చిందని సబ్ మెరైన్ ను అమాంతం నీటి ఉపరితలానికి తీసుకుపోయాడు. ఆ తర్వాత చూస్తే సాగర గర్భం నుంచి ఆ ఆరు వస్తువులు వేగంగా నీటి ఉపరి తలానికి దూసుకురావడమే కాకుండా గాల్లోకి ఎగిరి వేగంగా ఆకాశంవైపు వెళ్లిపోయాయి. ఆ డిస్కులు కచ్చితంగా గ్రహాంతర వాసులు ప్రయాణించే అంతరిక్ష నౌకలే కావచ్చునని నేవీ అధికారులు భావించారు.అంతరిక్షంలో ఎగరడమే కాదు నీటి గర్భంలోకి దూసుకుపోవడం అంటే గ్రహాంతర వాసుల సాంకేతిక పరిజ్ఞానం ఎంత అడ్వాన్స్ స్టేజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. తాము చూసిన దాన్ని సబ్‌మెరైన్ సిబ్బంది నేవీలోని ఇతర సహచరులకు చెప్పారు. చాలా మంది నమ్మలేదు. కానీ తర్వాత వారు దానిపై ఓ నివేదిక రూపొందించి ఇవ్వడంతో అంతా ఆశ్చర్యపోయారు. అయితే ఈ నివేదికను రష్యా ప్రభుత్వం చాలా సీక్రెట్‌గా దాచి పెట్టింది.అలా ఎందుకు చేసిందో ఇప్పటికీ పరిశోధకులకు అర్థం కావడంలేదు.

### 27 ఏళ్ల కిందట బైకాల్ సరస్సులో వింత ఆకారాలు


ఈ ఘటనకు 27 సంవత్సరాల క్రితం 1982లో సైబీరియా ప్రాంతంలో మరో సంచలన ఘటన. బైకాల్ సరస్సులోకి ఏడుగురు డైవర్లు దూకి నీటి అడుక్కి వెళ్లారు. వారు 50 మీటర్ల దూరం వెళ్లే సరికి తమని ఎవరో గమనిస్తున్నారన్న అనుమానం వచ్చింది. ఎవరా అని వెనక్కి తిరిగి చూసిన డైవర్లు ఆశ్చర్యం..భయంతో ఉండిపోయారు. వారిని భారీ పరిమాణంలో ఉన్న ఓ వింత ఆకారం చూస్తోంది. ఆ ఆకారం మనిషి పోలికలతో ఉంది. కాకపోతే హెల్మెట్ వంటి పరికరాన్ని ధరించినట్లు ఉంది. ఇంకొంచెం ముందుకు వెళ్లే సరికి వింత మానవ ఆకారాలు కనిపించాయి. మనుషుల్లాగే కాళ్లూ చేతులతో ఉన్న ఆ జీవులు 9 అడుగుల ఎత్తు ఉన్నాయి. ఆ జీవులను చూసి విస్తుపోయిన డైవర్లు ధైర్యం చేసి ఓ ఆకారాన్ని పట్టుకోడానికి ప్రయత్నించారు. ఊహించని విధంగా పెద్ద శక్తి ఆ డైవర్లను అమాంతం నీటి ఉపరితలం వైపుకు చాలా బలంగా నెట్టేసింది. అంతటి శక్తి ఆ ఆకారాలకు ఎలా సాధ్యమైందో డైవర్లకు అర్థం కాలేదు. ఆ దాడిలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అసలు నీటి కింద ఆక్సిజన్ సిలెండర్ల అవసరం లేకుండా ఆ జీవులు ఎలా ఉండగలుగుతున్నాయో అర్థం కాలేదు. గడ్డ కట్టుకుపోయే నీటిలోనూ ఆ జీవిలు మనుగడ సాగించగలగడం ఎలా సాధ్యమో తెలియలేదు. అవి కచ్చితంగా ఏదో ఓ గ్రహం నుంచి వచ్చిన గ్రహాంతర వాసులేనని డైవర్లు భావిస్తున్నారు. వారు తాము చూసింది చూసినట్లు పూసగుచ్చి అధికారులకు వివరించారు. దాన్ని ఓ నివేదిక గా రూపొందించారు. ఈ నివేదిక కూడా రష్యాప్రభుత్వం దగ్గర భద్రంగా ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం నాలుగు దశాబ్దాలు దాటినా ఈ నివేదికను గుట్టుగా ఉంచడం వెనుక కారణాలేంటో అర్థం కావడం లేదంటున్నారు పరిశోధకులు. ఈ గ్రహాంతర వాసులేంటో..వారి శక్తి సామర్థ్యాలేంటో.. వారి స్పేస్‌క్రాఫ్ట్‌ల ప్రత్యేకతలేంటో అంటూ సైంటిస్టులు ఇప్పటికీ జుట్టు పీక్కుంటున్నారు. మనం చూడలేదు కాబట్టి గ్రహాంతర వాసులు లేరని ఎలా అనేయగలం? అంటున్నారు గ్రహాంతర వాసులపై ఏళ్ల తరబడి పరిశోధనలు చేస్తున్న వారు. ఇటువంటి ఘటనలు రష్యాలో చాలానే చోటు చేసుకున్నాయని వారంటున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం ఓ సీక్రెట్ రీజన్ తోనే వాటిని దాచి పెడుతోందని వారు అభిప్రాయ పడుతున్నారు.

# తెలంగాణ బిజెపి కొత్త సారథి ఎవరు..
# అధ్యక్ష పదవి రేసులో ఉన్నదెవరు



తెలంగాణ : తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడిని ఎప్పుడు నియమిస్తారు? కేంద్ర మంత్రివర్గం ఏర్పాటు పూర్తయింది. ప్రస్తుతం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి మరోసారి కేంద్ర క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. ఎన్నికలన్నీ పూర్తయినందున ఇక పార్టీకి కొత్త అధ్యక్షుడిని నియమించాల్సి ఉంది. జాతీయ అధ్యక్షుడిని కూడా మోదీ క్యాబినెట్‌లోకి తీసుకున్నారు. అందువల్ల ముందుగా ఆలిండియా పార్టీ అధ్యక్షుడిని నియమించి..ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్షుడిని నియమిస్తారని అంటున్నారు. ఇంతకీ తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి పోటీపడుతున్నదెవరో చూద్దాం. ఎన్నికలన్నీ పూర్తయ్యాయి. మంత్రి పదవుల పంపకమూ అయిపోయింది. ఇక పార్టీ పదవుల్లో నియామకాలే మిగిలాయి. కిషన్‌రెడ్డి ఇప్పటివరకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవితో పాటుగా..కేంద్ర మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. మోదీ మూడో మంత్రివర్గంలో కూడా కిషన్‌రెడ్డికి బెర్త్ ఇచ్చారు. ఇక ఆయన పూర్తిగా మంత్రి బాధ్యతలు నిర్వహించాల్సి ఉన్నందున.. ఇప్పుడు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా కొత్తనేతను నియమించాల్సి ఉంది. మరి తెలంగాణ కమల దళపతిగా ఎవరిని నియమిస్తారనేదానిపై బీజేపీ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ఈ పదవి కోసం చాలా మంది నేతలు పోటీ పడుతున్నారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు తెలంగాణ బీజేపీ పగ్గాలు దక్కడం ఖాయమని ప్రచారం జరుగుతోంది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈటల రాజేందర్‌ను పార్టీ ఫోకస్ చేసింది. గజ్వేల్, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఈటల పరాజయం పాలైనా... మల్కాజ్‌గిరి ఎంపీగా ఈటలకు పార్టీ మరో అవకాశం ఇచ్చింది. అక్కడ భారీ మెజారిటీతో ఎంపీగా ఎన్నికయ్యారు. ఇప్పుడు రాష్ట్ర పార్టీ పగ్గాలు ఈటలకు అప్పగించి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తే ఈటలకే పార్టీ పగ్గాలు అప్పగించవచ్చు. ఇప్పటికే ఆ దిశగా పార్టీ అధిష్ఠానం సంకేతాలు ఇచ్చినట్లు ఈటల వర్గీయులు చెబుతున్నారు. అయితే తెరవెనక మరికొంత మంది నేతలు కూడా తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మెదక్ ఎంపీగా గెలిచిన రఘునందన్ రావు రాష్ట్ర పార్టీ పగ్గాలు దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇందిరా గాంధీ గతంలో ప్రాతినిథ్యం వహించిన పార్లమెంట్ నియోజకవర్గంలో గెలవడం, మాజీ సిఎం కెసిఆర్ సొంత ఇలాకాలో విజయం సాధించడం రఘునందన్‌కు కలిసి వచ్చే అంశాలుగా చెబుతున్నారు. మంచి వాగ్ధాటి కల్గిన నేతగా..ప్రత్యర్థి పార్టీల నేతల విమర్శలను సమర్థవంతంగా తిప్పకొట్టగల నేతగా రఘునందన్ ముందు వరుసలో ఉంటారు. ఇటువంటి అంశాలు కమలనాథులు పరిగణనలోకి తీసుకుంటే రఘునందన్ పేరును పరిశీలించే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి వర్గంలో స్థానం ఆశించిన పాలమూరు ఎంపీ డీకే అరుణకు రాష్ట్ర పార్టీ బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఉంటుందనే దానిపై అధిష్ఠానం పెద్దలు సమాలోచనలు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఉత్తర తెలంగాణ నుంచి బండి సంజయ్ కు, రాజధాని నగరం నుంచి కిషన్ రెడ్డికి కేంద్ర మంత్రి వర్గంలో ఛాన్స్ ఇచ్చారు. దక్షిణ తెలంగాణా నుంచి డికె అరుణకి పార్టీ బాధ్యతలు అప్పగిస్తే... సిఎం రేవంత్ కు ధీటుగా రాష్ట్రంలో బీజేపీని ముందుకు తీసుకువెళ్లవచ్చని పలువురు రాష్ట్ర నేతలు అధిష్ఠానం ముందు పెట్టినట్లు సమాచారం. కేంద్ర మంత్రివర్గంలో మహిళల సంఖ్య తక్కువగా ఉన్న నేపథ్యంలో కేంద్ర మంత్రి వర్గంలో డికె అరుణకు ఛాన్స్ ఇస్తారని కూడా మరో ప్రచారం జరుగుతోంది. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కూడా మంత్రి వర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి భంగపడ్డారు. ఇప్పుడు రాష్ట్ర పార్టీ పగ్గాలు అందుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కామారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న వెంకటరమణ రెడ్డి సైతం అధ్యక్ష పదవి రేసులో ఉన్నారు. అయితే ఇప్పటికే బీజేఎల్పీ బాధ్యతలు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర పార్టీ పగ్గాలు బిసి నేతకు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్ కు మంత్రి వర్గంలో ఛాన్స్ దక్కిన నేపథ్యంలో అదే సామాజిక వర్గానికి చెందిన అరవింద్ కు కొత్త బాధ్యతలు ఇస్తారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. పార్టీలో చాలాకాలంగా పనిచేస్తున్న మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, పేరాల చంద్ర శేఖర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. జాతీయ పార్టీ అధ్యక్ష బాధ్యతలు కొత్త వారికి కేటాయించిన తర్వాతే తెలంగాణ పగ్గాలు ఎవరికిస్తారో తేలుతుంది. ఇదిలాఉంటే.. ఆషాఢ మాసం ముగిసే వరకు కిషన్ రెడ్డి అటు కేంద్ర మంత్రిగా.. ఇటు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల్ని కూడా నిర్వహించే అవకాశం ఉంది. ఆషాఢం ముగిసాకే కొత్త నేతకు రాష్ట్ర బాధ్యతలు అప్పగిస్తారని తెలుస్తోంది.

# ఉడుతలకు, పావురాలకు గర్భనిరోధక మాత్రలు

పావురాలు, ఉడుతలు.. ప్రకృతికి, మనిషికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయనే సంగతి మీకు తెలుసా? అమెరికన్, యూరోపియన్ శాస్త్రవేత్తలు ఈ చిన్ని ప్రాణులు మనకు ఎంతో హాని చేస్తున్నాయనే విషయాన్ని గుర్తించారు. దీంతో ఈ జంతువుల సంఖ్యను తగ్గించడంపై దృష్టి సారించారు. దీనిలో భాగంగా పావురాలకు, కుందేళ్లకు గర్భనిరోధక మాత్రలు ఇవ్వాలని శాస్త్రవేత్తలు యోచిస్తున్నారు. పావురాలు, ఉడుతలేకాదు అడవి పందులు, చిలుకలు, జింకలు మొదలైనవి అటు ప్రకృతికి ఇటు మనుషులకు ముప్పుగా మారుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రోజురోజుకు వీటి సంఖ్య పెరగడమే ఇందుకు కారణమని వారు అంటున్నారు. ఉడుతలలోని గ్రే స్క్విరెల్ జాతిని 1800లో అమెరికా నుండి ఇంగ్లండ్‌కు తీసుకువచ్చారు. ఇప్పుడు ఇక్కడ వాటి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇవి చెట్ల బెరడును తొలిచి కలపనునాశనం చేస్తున్నాయి. ఈ ఉడుతల వల్ల ఏటా దాదాపు రూ.40 కోట్ల మేర నష్టం వాటిల్లుతున్నట్లు రాయల్ ఫారెస్ట్రీ సొసైటీ ఆఫ్ ఇంగ్లండ్ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ఇక పావురాల విషయానికొస్తే అవి మనుషులకు శ్వాసకోశ సమస్యలను కలిగిస్తున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అదేవిధంగా మరికొన్ని జంతువులు మనుషులకు హాని కలిగిస్తున్నాయి. అందుకే వాటి సంఖ్యను నియంత్రించేందుకు వాటికి గర్భనిరోధక మాత్రలు ఇచ్చే ప్రయోగాలు ప్రస్తుతం జరుగుతున్నాయి. కాంటినెంటల్ యూరప్, స్కాండినేవియాలో గతంలో అడవి పందుల సంఖ్య దాదాపు 5 లక్షలు ఉండగా, 2020 నాటికి వాటి సంఖ్య 10 లక్షలకు పెరిగిందని ఇటలీ రైతు సంఘాలు చెబుతున్నాయి. వీటి కారణంగా పంటలు దెబ్బతినడమే కాకుండా, రోడ్డు ప్రమాదాలు కూడా గణనీయంగా పెరిగాయి. ఈ జంతువుల సంఖ్యను తగ్గించడానికి, వాటిని చంపడం కంటే పునరుత్పత్తి సామర్థ్యాన్ని తగ్గించడం ఉత్తమమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ది గార్డియన్‌లో ప్రచురితమైన కథనం ప్రకారం ఈ జంతువులు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, పర్యావరణ నష్టాలను కలిగిస్తున్నాయని న్యూయార్క్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ జియోవన్నా మాస్సే తెలిపారు. ఈ జంతువుల సంఖ్యను నియంత్రించేందుకు, వాటి ఆహార గింజల్లో గర్భనిరోధక మాత్రలు కలపాలని యోచిస్తున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బ్రిటన్‌లో ఉడుతలకు హాజెల్‌నట్ అనే పండులో గర్భనిరోధక మాత్రలు ఉంచి వాటికి ఇస్తున్నారు. ఈ ప్రయోగ ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పావురాలు, ఇతర పక్షుల సంఖ్యను నియంత్రించడానికి వాటికి అవి తినే గింజలలో గర్భనిరోధక మాత్రలు కలిపి ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



## కేసీఆర్‌ని దేవుడు కూడా కాపాడలేడు.. ఇప్పటికే జైల్లో కవిత



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై, ఆయన కుటుంబ సభ్యులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. యాదాద్రి జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తప్పు చేశారు కాబట్టే ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉన్నారని తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ విషయంలో కేసీఆర్ జైలుకు జైలుకు వెళ్తారని, ఆయనను దేవుడు కూడా కాపాడలేడని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ అక్రమ సంపాదన అంతా ఆయన ఎనిమిది మంది అక్కాచెల్లెళ్లకు పంచారని ఆరోపించారు. కేవలం 2 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నాగారంలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి బంగ్లా కట్టారని తెలిపారు. తాను ఆరు సార్లు గెలిచినప్పటికీ సొంత ఇల్లు కట్టుకోలేదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. జూన్ తర్వాత బీఆర్ఎస్ పార్టీ ఉండదని తాను ముందే చెప్పానని తెలిపారు. బీజేపీలో బీఆర్ఎస్‌ని విలీనం చేద్దామని కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని అన్నారు. రిటైర్డ్ న్యాయమూర్తితో విచారణ చేస్తుంటే కేసీఆర్ వ్యతిరేకించడం హాస్యాస్పదమని తెలిపారు. అవినీతి చేస్తే వదిలేయాలా అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ చేసి అవినీతి చేశారని ఆరోపించారు.

## సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం..
## జగన్ గుర్తులను అలానే ఉంచుతా..!



సీఎం చంద్రబాబు మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులకు గుర్తుగా ప్రజావేదికను కూల్చివేయగా.. దాని శిథిలాలను అలానే ఉంచుతామన్నారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చంద్రబాబు తొలిసారిగా మంగళగిరిలోని టీడీపీ కార్యాలయానికి వెళ్లగా.. పార్టీ శ్రేణులు ఆయనకు స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో బారికేడ్లు ఏంటని పోలీసులను ప్రశ్నించారు. కార్యకర్తలను కలిసేటప్పుడు ఇవి పెట్టవద్దని అన్నారు. తనకి, ప్రజలకు మధ్య అడ్డుగోడలు ఉండడానికి వీల్లేదని, ప్రజల సమస్యలు, వినతుల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థ రూపొందిస్తామన్నారు. నిర్ధిష్ట సమయంలో వాటిని పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. ప్రజా వినతుల స్వీకరణకు సమయం కేటాయిస్తానని కార్యకర్తలకు చంద్రబాబు వెల్లడించారు. ఇక నుంచి ప్రతి శనివారం పార్టీ ఆఫీస్‌కు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు చంద్రబాబు తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ సందర్శన నుంచే తన క్షేత్రస్థాయి పర్యటన  పార్టీ కార్యాలయంలో బారికేడ్లు ఏర్పాటు చేయడంపైమొదలవుతుందన్నారు. అయితే  ఈ సందర్భంగాలపై చంద్రబాబు మండిపడ్డారు. అనంతరం పార్టీ నేత పోలీసుల నుంచి వినతులు స్వీకరించారు. సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## మోదీ వచ్చిన చోటల్లా మేం గెలిచాం... పవార్ విసుర్లు




ముంబై: మహారాష్ట్రలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష 'మహా వికాస్ అఘాడి' కి మద్దతు తెలిపిన ప్రజలందరికీ కూటమి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఎంవీఏ నేతలు శరద్ పవార్, ఉద్ధవ్ థాకరే, పృధ్వీరాజ్ కపూర్ సంయుక్తంగా శనివారంనాడు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎక్కడైతే రోడ్‌షోలు, ర్యాలీలు నిర్వహించారో అక్కడ తాము గెలిచామని ఈ సందర్భంగా శరద్ పవార్ అన్నారు. ఎంవీఏకు అనుకూలంగా రాజకీయ వాతావరణాన్ని మోదీ సృష్టించారని, అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనాతా పార్టీకి, ఎన్డీయేకు గట్టి దెబ్బ తగిలిన మూడు రాష్ట్రాల్లో మహారాష్ట్ర ఒకటి. 2022 జూన్‌లో శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీల్లో చీలికలు ఏర్పడి, చీలిక గ్రూపులు బీజేపీతో చేతులు కలిపి అధికారంలోకి వచ్చిన అనంతరం మహారాష్ట్రలో జరిగిన తొలి ఎన్నికలు ఇవే కావడం విశేషం. ఈ ఎన్నికల్లో బీజేపీ కేవలం 9 సీట్లు గెలుచుకుంది. 2019లో బీజేపీ 23 సీట్లతో విజయకేతనం ఎగురవేసింది. ఎన్నికల కమిషన్ డాటా ప్రకారం, మోదీ ప్రచారం చేసిన మెజారిటీ సీట్లలో ఎన్డీయే ఈసారి విజయం సాధించడంలో విఫలమైంది. మహారాష్ట్రలోని 18కి పైగా లోక్‌సభ స్థానాల్లో మోదీ ప్రచారం చేశారు. వాటిలో 15 సీట్లలో ఎన్డీయే ఓటమి చవిచూసింది.

### అసెంబ్లీ ఎన్నికల్లోనూ కలిసే పోరాటం..

కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ 'మహా వికాస్ అఘాడి' కలిసే పనిచేస్తుందని శివసేన (యూబీటీ) నేత ఉద్ధవ్ థాకరే శనివారంనాడు జరిగిన మీడియా సంయుక్త సమావేశంలో తెలిపారు. ఇటీవల ముగిసిన ఎన్నికల్లో బాసటగా నిలిచిన సిటిజన్ గ్రూపులు, వివిధ యూట్యూబ్ ఛానెళ్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనను వదిలి వెళ్లిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకునేది లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత పృధ్వీరాజ్ చవాన్ మాట్లాడుతూ, తమ కూటమిలో ఎక్కువ-తక్కువలు లేవని, ప్రతి అసెంబ్లీ సీటును పరిగణనలోకి తీసుకునిసీట్లషేరింగ్‌పైనిర్ణయాలుతీసుకుంటామని,ఇప్పటికేప్రాథమికచర్చలుజరిపామని చెప్పారు.

## పెట్రోల్, డీజిల్ రేట్లు భారీగా పెంపు
## లీటర్‌పై రూ.3కు పైనే వాత



ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సారథ్యంలో కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. ఇంధన రేట్లను భారీగా పెంచింది. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగిసిన అతి కొద్దిరోజుల్లోనే సిద్ధరామయ్య సర్కార్ ఈ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశమౌతోంది. ప్రస్తుతం కర్ణాటకలో పెట్రోల్ లీటర్ ఒక్కింటికి రూ. 99.84 పైసలు, డీజిల్ రూ. 85.93 పైసలు పలుకుతోంది. గతంలో పెట్రోల్ 101 రూపాయలు, డీజిల్ 87 రూపాయల వరకు ఉండగా.. సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లీటర్‌పై రెండు రూపాయల మేర సడలింపు ఇచ్చారు. ఫలితంగా 100 రూపాయల కంటే తక్కువకు చేరింది పెట్రోల్ ధర. తాజాగా కర్ణాటక ప్రభుత్వం దీన్ని మళ్లీ పెంచింది. పెట్రోల్, డీజిల్ అమ్మకాలపై వసూలు చేస్తోన్న సేల్స్ ట్యాక్స్‌ను భారీగా పెంచింది. ప్రస్తుతం లీటర్‌పై 18.44 శాతం అమ్మకం పన్నును వసూలు అవుతోండగా.. దీన్ని 29.84 శాతానికి పెంచింది. 11 శాతం మేర అమ్మకం పన్నును పెంచినట్టయింది. ఈ మేరకు కర్ణాటక ఆర్థిక మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి నితీష్ కే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. పెట్రోల్, డీజిల్‌పై అమ్మకం పన్నును 11 శాతం వరకు పెంచడం వల్ల లీటర్ ఒక్కింటికి 3 రూపాయల నుంచి రూ.3.05 పైసల వరకు ఇంధన రేట్లు పెరగబోతోన్నాయి. ఈ పెంపుదల తక్షణమే అమలులోకి వస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ నేపథ్యంలో- బెంగళూరులో అనేక చోట్ల మధ్యాహ్నం నుంచే పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. రేట్లు పెరిగిన తరువాత విక్రయించాలనే ఉద్దేశంతోనే బంకులను మూసివేసినట్లు చెబుతున్నారు. అధికారికంగా ఉత్తర్వులు వెలువడిన తరువాత వాటిని కర్ణాటక పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెరుస్తారని అంటున్నారు.

# బీఆర్ఎస్ ప్రక్షాళన.. కేసీఆర్ బిగ్ ప్లాన్ ఇదేనా



తెలంగాణలో అధికారమార్పిడి జరిగి ఆరు నెలలు పూర్తయింది. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి ప్రతిపక్షంలోకి మారింది. ఎంపీ ఎన్నికల్లో ఒక్కటి కూడా దక్కకపోవడంతో గులాబీ శ్రేణుల్లో నిరాశ ఆవరించింది. దీంతో పార్టీని అట్టడుగు స్థాయినుంచి బలోపేతం చేయాలని కేసీఆర్ నిర్ణయించారనే వార్తలు వినిపిస్తున్నాయి. సంస్థాగతంగా జరిగే మార్పుల్లో ఎటువంటి నిర్ణయాలు ఉండబోతున్నాయి? అసలు కేసీఆర్ ఆలోచన ఏంటి గులాబీ శ్రేణుల్లో తిరిగి ఉత్సాహం నింపాలని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీ పరిస్థితిపై గులాబీ పార్టీ అధిష్టానం ఓ అంచనాకు వచ్చింది. పూర్తి స్థాయి కమిటీలు లేకపోవడంతో నష్టం జరుగుతోందని, పార్టీ కోసం మొదటి నుండి పని చేస్తున్నవారికి బాధ్యతలు అప్పగించాలనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. పార్టీ అనుబంధ కమిటీలను సైతం పూర్తి స్థాయిలో నియమించి క్యాడర్ ను యాక్టీవేట్ చేయాలని చూస్తోంది. క్యాడర్‌కు శిక్షణ ఇవ్వడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్లాన్ చేయబోతోంది. జిల్లాల్లో బలమైన నేతల్ని గుర్తించి బాధ్యతలు అప్పగించేందుకు గులాబీ పార్టీ కసరత్తు చేస్తోంది. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీలను 2022 జూన్ లో ప్రకటించారు. ఇందులో ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల అధ్యక్షులు పార్టీ మారడంతో అక్కడ ఖాళీ ఏర్పడింది. జిల్లాల్లో పూర్తి స్థాయి కమిటీలను సైతం నియమంచలేదు. 19 జిల్లాల్లో అధ్యక్ష బాధ్యతలను ఎమ్మెల్యేలకు అప్పగించడంతో పార్టీలోని సీనియర్లు, ఉద్యమకారులు అసంతృప్తికి గురి అయ్యారు. కొంతమంది నేతలు పార్టీని వీడారు. ఈ పరిణామం పార్టీని డ్యామేజ్ చేసిందనే టాక్ వినిపిస్తోంది. మరోవైపు పార్టీ అనుబంధ కమిటీలైన మహిళ, యువత, రైతు, కార్మిక, విద్యార్థి, సోషల్ మీడియా కమిటీలను కూడా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేదు. బాధ్యతలు లేకుండా పార్టీలో పనిచేస్తున్న నేతలు సైతం అసంతృప్తితోనే ఉన్నారు. అదే విధంగా నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో సైతం అధ్యక్షుడిని మాత్రమే నియమించి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయలేదు. దీంతో పార్టీ ఇచ్చే కార్యక్రమాలు నామమాత్రంగా జరుగుతున్నాయి. ఆరేళ్ల క్రితం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీని 69 మంది సభ్యులతో ప్రకటించింది. ఆ కమిటీలో వున్న వారిలో కొంతమంది పార్టీ మారారు. దీంతో అధిష్టానం రాష్ట్ర కమిటీ కూర్పుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించలేదు. సీనియర్ నేతలకు అవకాశం కల్పించలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత రాష్ట్ర కమిటీ సమావేశం ఇప్పటివరకు నిర్వహించలేదని చెబుతున్నారు. విస్తృతస్థాయి సమావేశం పేరుతో రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లను పిలిచి సమావేశాలు నిర్వహిస్తున్నారు. లోపాలను సరిదిద్దే క్రమంలో త్వరలోనే రాష్ట్రంలోని పార్టీ కమిటీలన్నీ రద్దు చేయాలని కేసీఆర్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. యాక్టీవ్ గా పనిచేసే వారికే బాధ్యతలు అప్పగించేందుకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో యాక్టీవ్ గా పనిచేసిన నేతల వివరాలను కేసీఆర్ తెప్పించుకుంటున్నారు. మాజీ మంత్రులు, సీనియర్ నేతలకు రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లాల బాధ్యతలను అప్పగిస్తారనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే పలువురు నేతలకు కేసీఆర్ హింట్ కూడా ఇచ్చినట్లుగా టాక్ వినిపిస్తోంది. అనుబంధ కమిటీలను సైతం నియమించాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఉద్యమకాలం నుంచి పార్టీలో పనిచేస్తున్నవారికి పెద్దపీట వేయాలని, పార్టీలో ఉన్న కోవర్టులకు చెక్ పెట్టాలని అధిష్టానం భావిస్తోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల నిర్మాణం చేపట్టింది. వాటిలో పార్టీ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని నాయకత్వం భావిస్తోంది. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తేనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో విజయం సాధించడానికి అవకాశం ఉంటుంది. క్యాడర్‌ను కాపాడుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు గులాబీ దళపతి కేసీఆర్. అన్ని జిల్లాల్లోనూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పార్టీ శిక్షణా కార్యక్రమాలతో పాటు జిల్లా కేంద్రాల్లో మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై చేపట్టబోయే నిరసన కార్యక్రమాల్లో కేటీఆర్ ప్రత్యక్షంగా పాల్గొనేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాష్ట్ర పార్టీ ఆఫీస్ కు వచ్చినా అగ్రనేతలను కలిసే అవకాశం వుండటం లేదని ఇప్పటికే కార్యకర్తలు అసంతృప్తితో వున్నారు. దీంతో కార్యకర్తల సమస్యలను నియోజకవర్గ, జిల్లా స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలుంటాయనే చర్చ జరుగుతోంది. ప్రతిపక్షంలో వున్నప్పుడు సంస్థాగతంగా పార్టీ బలంగా వుంటేనే అధికార పార్టీని ధీటుగా ఎదుర్కోగలమని గులాబీ పార్టీ భావిస్తోంది. అందుకోసం సమర్ధవంతమైన నేతలకు పార్టీ పదవులు ఇవ్వాలని నాయకత్వం భావిస్తోంది. సంస్థాగత నిర్మాణం, కమిటీల పునర్నిర్మాణం బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వస్తుందా అనేది చూడాలి.

# సముద్ర జలాల్లో శాంతి స్థాపనే లక్ష్యం

### భారత నౌకాదళాన్ని మరింత బలోపేతం చేస్తాం
### సరిహద్దు భద్రతపై ప్రభుత్వం ప్రధాన దృష్టి
### రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
### బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా విశాఖకు..



విశాఖపట్నం: సముద్ర జలాల్లో శాంతి స్థాపనే తమ లక్ష్యమని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సురక్షిత నౌకాయానం, రూల్-బేస్డ్ వరల్డ్ ఆర్డర్, యాంటీ పైరసీ, హిందూ మహా సముద్ర ప్రాంత(ఐవోఆర్) పరిధిలో శాంతి- స్థిరత్వం ప్రధాన ప్రాధాన్యతలుగా తీసుకుంటామని స్పష్టం చేశారు. రెండో సారి రక్షణ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రాజ్‌నాథ్‌సింగ్ తొలి పర్యటన విశాఖలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర భద్రతను మరింత పటిష్టం చేస్తామన్నారు. ఇండియన్ నేవీ ఉనికిని మరింత ప్రభావవంతంగా చేయడంపై దృష్టి సారిస్తానని చెప్పారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో భారత్‌కు చెందిన స్నేహపూర్వక దేశాలు సురక్షితంగా ఉంటూ పరస్పర ప్రగతి పథంలో కలిసి ముందుకు సాగేలా ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. దేశ అభివృద్ధిలో నౌకాదళం కీలక పాత్ర పోషిస్తోందనీ.. అంతర్జాతీయ వేదికగా భారత నౌకాదళ ఖ్యాతి పెరుగుతోందని ప్రశంసించారు. ఆర్థిక, సైనిక శక్తి ఆధారంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఏ దేశం ప్రమాదంలో పడకుండా వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి కలిగిన భారత నౌకాదళం భరోసానిస్తోందన్నారు. పాక్ పౌరుల్ని రక్షించి మానవత్వాన్ని ప్రపంచానికి చాటింది ఈ ఏడాది మార్చిలో అరేబియా సముద్రంలో 23 మంది పాకిస్తానీ పౌరులను సోమాలి సముద్రపు దొంగల బారి నుంచి విడిపించినప్పుడు నేవీ సాహసోపేతమైన రెస్క్యూ ఆపరేషన్ తీరు ప్రశంసనీయమన్నారు. జాతీయత, శత్రుత్వంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి సహాయం చేసేలా ఇండియన్ నేవీ సిబ్బంది వ్యవహరిస్తూ.. మానవత్వ విలువల్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని కొనియాడారు. భారతదేశ వాణిజ్య ప్రయోజనాలు ఐవోఆర్‌తో ముడిపడి ఉన్నాయనీ, విస్తృత జాతీయ లక్ష్యాలను సాధించేందుకు నౌకాదళం సముద్ర సరిహద్దులను సంరక్షించడంలో ముఖ్య భూమిక పోషిస్తోందన్నారు. పెరుగుతున్న పారిశ్రామిక మౌలిక సదుపాయాల ద్వారా భారత నౌకాదళం నిరంతరం బలపడుతోందన్నారు. షిప్‌యార్డ్‌లు విస్తరిస్తున్నాయనీ, విమాన వాహక నౌకలు బలోపేతమవుతున్నాయన్నారు. ఇండియన్ నేవీ కొత్త శక్తివంతమైన శక్తిగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఘన స్వాగతం తొలుత విశాఖలోని నేవల్ ఎయిర్ బేస్ ఐఎన్ఎస్ డేగాకు భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠితో కలిసి చేరుకున్న రక్షణ మంత్రికి ఈఎన్‌సీ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున ఘన స్వాగతం పలికారు. 50 మందితో కూడిన గార్డ్ ఆఫ్ హానర్‌తో సాదర స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి తూర్పు నౌకాదళం ప్రధాన కేంద్రానికి చేరుకున్న ఆయన ఐఎన్ఎస్ జలాశ్వలో పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ నౌకలు, జలాంతర్గాములు, నేవల్ కమాండ్ విమానాల ద్వారా డైనమిక్ కార్యకలాపాలను వీక్షించారు, తూర్పు సముద్ర తీరంలో భారత నౌకాదళం కార్యాచరణ సంసిద్ధతని రాజ్‌నాథ్‌సింగ్ సమీక్షించారు. 'డే ఎట్ సీ' ముగింపులో భాగంగా సర్ఫేరైజ్ ఫ్లీట్ సిబ్బందితో కలిసి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భోజనం చేశారు. గౌరవ వీడ్కోలు అనంతరం.. ఐఎన్ఎస్ డేగాకు చేరుకొని ఢిల్లీకి పయనమయ్యారు.

# విలువలు, విశ్వసనీయతతో ముందడుగు



అమరావతి: "రాష్ట్రంలో ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న పరిస్థితులు తాత్కాలికమే. మన పరిపాలన - చంద్రబాబు పాలనను ప్రజలు బేరీజు వేసి గమనిస్తూనే ఉంటారు. కచ్చితంగా మనం తిరిగి ప్రజల విశ్వాసాన్ని పొందగలుగుతామనే నమ్మకం, విశ్వాసం ఉన్నాయి. ఈలోగా మనం ధైర్యాన్ని కోల్పోకూడదు. విలువలు, విశ్వసనీయతతో ముందడుగు వేద్దాం" అని వైఎస్సార్‌సీపీ ఎంపీలకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాహితమే పరమావధిగా పార్లమెంట్‌లో వ్యవహరించాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అంశాలవారీగానే ఎవరికైనా మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ విధివిధానాల ప్రకారం అడుగులు వేస్తూ ప్రజల ఎదుట తలెత్తుకునేలా ఎంపీలు ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, వి.విజయసాయిరెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి, పి.మిథున్‌రెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్.. మోపిదేవి వెంకటరమణ, ఎం.గురుమూర్తి, బీద మస్తాన్‌రావు, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఆర్.కృష్ణయ్య, గొల్ల బాబూరావు, ఎస్.నిరంజన్‌రెడ్డి, మేడా రఘునాథరెడ్డి, డాక్టర్ చెట్టి తనూజరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఏమన్నారంటే..

నాణ్యమైన విద్యతో పేదరికం శాశ్వతంగా నిర్మూలన..

గత ఐదేళ్ల పాటు ఎప్పుడూ చూడని మంచి పరిపాలన అందించాం. మేనిఫెస్టోలో హామీలు 99 శాతం అమలు చేశాం. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇలా ఎప్పుడూ ఎవరూ చేయలేదు. చిత్తశుద్ధితో మేనిఫెస్టోను అమలు చేశాం. ఏ నెలలో ఏం ఇవ్వబోతున్నామో క్యాలెండర్ ప్రకటించి మరీ అమలు చేశాం. ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థలను దారుణంగా దెబ్బ తీసిన కోవిడ్ లాంటి సంక్షోభాలు ఎదురైనప్పటికీ ఆ సవాళ్లను అధిగమించి ప్రజలకు మంచి చేశాం. విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం తదితర రంగాల్లో ఎప్పుడూ చూడని సంస్కరణలు తీసుకొచ్చాం. ప్రజల ఇంటివద్దకే పరిపాలనను తీసుకెళ్లాం. అవినీతికి చోటులేకుండా, వివక్ష చూపకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేశాం. అర్హులందరికీ ప్రభుత్వ నుంచి ప్రయోజనాలు అందించాం. విద్యా రంగంలో సంస్కరణలు తెచ్చి పేదరికం నిర్మూలన దిశగా అడుగులు వేశాం. భవిష్యత్తు తరాలను ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు ఇంగ్లీషు మీడియం, టోఫెల్, ఆరో తరగతి నుంచి ఐఎఫ్‌పీ(ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్) ద్వారా బోధన, ఎనిమిదో తరగతి నుంచి ట్యాబ్‌లు అందచేశాం. ఐబీ సిలబస్ కూడా తెచ్చాం. ప్రఖ్యాత అంతర్జాతీయ వర్సిటీల కోర్సులను విద్యార్థులకు అందించాం. నాణ్యమైన విద్య అందించడం ద్వారా పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించే దిశగా ఐదేళ్లలో అడుగులు వేశాం.

శకుని పాచికల్లా ఫలితాలు..

సోషల్ ఇంజనీరింగ్‌లో భాగంగా ఎప్పుడూ చూడని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అవకాశాలు కల్పించాం. ఇన్ని గణనీయమైన మార్పులు తెచ్చినప్పటికీ ఎన్నికల ఫలితాలు ఇలా వచ్చాయంటే చాలా ఆశ్చర్యమేస్తోంది. శకుని పాచికలు మాదిరిగా ఈ ఎన్నికల ఫలితాలు వచ్చాయనిపిస్తోంది. ఏం జరిగిందో దేవుడికే తెలియాలి.

నాడు మద్దతిచ్చి నేడు విషప్రచారం

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెచ్చింది. దీనికి అనుగుణంగా రాష్ట్రంలో ఆ యాక్ట్ తెచ్చినప్పుడు అసెంబ్లీ సాక్షిగా టీడీపీ కూడా మద్దతు పలికింది. అమెరికా, యూరప్ దేశాల్లో అనుసరిస్తున్న మంచి విధానాలన్నీ ఇందులో ఉన్నాయని సభ సాక్షిగా ప్రశంసలు కురిపించింది. సరిగ్గా ఎన్నికల సమయంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఒక భూతంలా చూపించి టీడీపీ, కూటమి పార్టీలు విష ప్రచారం చేశాయి. ఈ చట్టాన్ని తేవడం అంత సులభమైన విషయం కాదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15 వేలమంది సర్వేయర్లను నియమించింది. భూమి కొనాలన్నా, అమ్మాలన్నా ఎలాంటి మోసాలకు ఆస్కారం లేని పరిస్థితులు ఈ చట్టం వల్ల వస్తాయి. చరిత్రలో తొలిసారిగా భూ పత్రాలకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది. పత్రాల విషయంలో తప్పులు జరిగితే సదరు వ్యక్తికి ప్రభుత్వమే పరిహారం చెల్లిస్తుంది. గతంలో తాము మద్దతు పలికిన చట్టాన్ని టీడీపీ వాళ్లు ఇప్పుడు తీసేస్తామంటున్నారు. వారు చేస్తున్న రాజకీయాలు ఎలా ఉంటాయో దీన్ని బట్టే తెలుస్తుంది.

ప్రజలపై సంపూర్ణ విశ్వాసం..

వైఎస్సార్ సీపీని నమ్ముకుని కొన్ని కోట్ల కుటుంబాలున్నాయి. లక్షల మంది కార్యకర్తలు పార్టీపై ఆధారపడి ఉన్నారు. వేల మంది నాయకులు పార్టీలో ఉన్నారు. అనుకున్న లక్ష్యాల దిశగా పార్టీ ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికల్లో మనకు 40 శాతం ఓట్లు వచ్చాయి. గత ఎన్నికలతో పోలిస్తే పది శాతం ఓట్లు తగ్గాయి. రానున్న రోజుల్లో ఈ పది శాతం ప్రజలే మన పాలనకు, ఇప్పటి ప్రభుత్వ పాలనకు తేడాను గుర్తిస్తారనే నమ్మకం, విశ్వాసం ఉన్నాయి. ప్రతి ఇంట్లోనూ మన ప్రభుత్వం చేసిన మంచి కనిపిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లో మనలో ధైర్యం, పోరాట పటిమ సన్నగిల్లకూడదు. నా వయసు చిన్నదే. నాలో సత్తువ ఏమాత్రం తగ్గలేదు. 14 నెలలు పాదయాత్ర చేశా. దేవుడి దయ వల్ల అన్ని రకాల పోరాటాలు చేసే శక్తి ఉంది. ప్రజలు మళ్లీ మనల్ని అధికారంలోకి తెస్తారనే సంపూర్ణ విశ్వాసం, నమ్మకం నాకు ఉంది.

ఐదేళ్లు ఇట్టే గడిచిపోతాయి..

పార్లమెంట్‌లో మనకు 11 మంది రాజ్యసభ సభ్యులు, నలుగురు లోక్‌సభ సభ్యులున్నారు. మొత్తంగా 15 మంది ఎంపీలు మన పార్టీకి ఉన్నారు. టీడీపీకి 16 మంది ఉన్నారు. అందువల్ల మన పార్టీ చాలా బలమైనదే. మనల్ని ఎవరూ, ఏమీ చేయలేరు. మనం ధైర్యంగా నిలబడి ప్రజల తరఫున పోరాటం చేయాలి. ఐదేళ్లు ఇట్టే గడిచిపోతాయి.

పార్లమెంటరీ పార్టీ నేతగా వైవీ సుబ్బారెడ్డి..

గతంలో మాదిరిగానే రాజ్యసభలో పార్టీ నాయకుడిగా విజయసాయిరెడ్డి కొనసాగుతారు. లోక్‌సభలో మన పార్టీ నాయకుడిగా మిథున్‌రెడ్డి వ్యవహరిస్తారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా వైవీ సుబ్బారెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తారు. అందరికీ నేను అందుబాటులో ఉంటా. ఎంపీలంతా కలసి కూర్చుని చర్చించుకుని ఆ మేరకు అడుగులు ముందుకేయాలి. పార్టీ పరంగా వ్యవహరించాల్సిన అంశాలపై పరస్పరం చర్చించుకుని నిర్ణయాలు తీసుకోండి. ఎంపీలుగా మీరు వేసే ప్రతి అడుగూ పార్టీ ప్రతిష్టను పెంచేదిగా ఉండాలి. మన పార్టీకి ఒక సిద్ధాంతం, గుర్తింపు ఉన్నాయి. పార్టీ కోసం కష్టపడండి. పార్టీ మిమ్మల్ని గుర్తు పెట్టుకుంటుంది.

# ఇందిరాగాంధీ 'మదర్ ఆఫ్ నేషన్'



తిరువనంతపురం: ఇటీవలే కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కేరళ బీజేపీ ఎంపీ, సినీ నటుడు సురేష్‌గోపీ మరో వివాదానికి తెర తీశారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీని 'మదర్ ఆఫ్ ది నేషన్'గా అభివర్ణించి సంచలనం రేపారు. శనివారం(జూన్ 15) కేరళ త్రిసూర్‌లోని కాంగ్రెస్ నేత కరుణాకరణ్ సమాధి 'మురళి మందిర్'ను సందర్శించి నివాళులర్పించిన సందర్భంగా సురేష్‌గోపీ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతేగాక కరుణాకరన్‌తో పాటు మాజీ సీఎం ఈకే నయనార్ తనకు రాజకీయ గురువులని తెలిపారు. కేరళ కాంగ్రెస్‌కు కరుణాకరణ్ తండ్రి అని చెప్పారు. అయితే తన ఈ వ్యాఖ్యలకు ఎలాంటి రాజకీయ ఉద్దేశాలు ఆపాదించవద్దని మీడియాను కోరారు. ఇటీవల తాను కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కొన్ని మీడియా ఛానళ్లు తప్పుడు ప్రచారం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాగా, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కేరళలో తొలిసారిగా బీజేపీ ఖాతా తెరిచింది. త్రిసూర్ నుంచి సురేశ్‌గోపీ 70 వేల ఓట్ల మెజారిటీతో గెలిచి రాష్ట్రం నుంచి గెలిచిన తొలి బీజేపీ ఎంపీగా రికార్డు క్రియేట్ చేశారు. దీంతో కేంద్రంలోని మోదీ3.0 మంత్రి వర్గంలో సురేశ్‌గోపీకి చోటు దక్కింది.

## అన్నా రేవంత్ రెడ్డి ఎవరో తెలిసిందా
## లోటస్ పాండ్ దెబ్బకు వైసీపీలో ఆ లీడర్స్ సైలెంట్ !



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలుగు రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, తెలుగు ప్రజలకు తెలిసిన విషయమే. అయితే రేవంత్ రెడ్డి ఎవరు ?, ఆయనకు మాకు ఏమిటి సంబంధం, ఆయనది ఏ పార్టీ, మాది ఏ పార్టీ, ఆయన సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తే మేము ఎందుకు శుభాకాంక్షలు చెప్పాలి అంటూ కొంతకాలం నిర్లక్ష్యంగా మాట్లాడిన కొందరు వైసీపీ నాయకులకు ఇప్పుడు అదే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చుక్కలు చూపించింది. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సమయంలో ఆంధ్రప్రదేశ్ లోని కొందరు వైసీపీ నాయకులు ఇలా మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఎవరండి, పక్క రాష్ట్రంలో సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తే మేము ఎందుకు అక్కడికి వెళ్లాలి, ఇక్కడ మాకు చాలా పనులు ఉన్నాయి, మా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మాది వైఎస్ఆర్ సీపీ పార్టీ, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకుడు అంటూ ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కొడాలి నాని తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తున్న సమయంలో ఇలా మాట్లాడారు. ఇప్పుడు వైసీపీ చీఫ్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి చెందిన హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లోని ఇంటి ముందు అక్రమంగా నిర్మించిన కట్టడాలను జీహెచ్ ఎంసీ అధికారులు తొలగించారు. ఇంతకాలం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురించి చూసిచూడనట్లు వ్యవహరించిన తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు ఆయనకు సీఎం పదవి పోవడంతో ఓసారి సినిమా చూపించాలని అనుకున్నట్లు ఉంది. హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లోని జగన్ ఇంటి ముందు రోడ్డుకు అడ్డంగా నిర్మించిన పోలీస్ సెక్యూరిటీ చెక్ పోస్టులను జీహెచ్ ఎంసీ అధికారులు నేలమట్టం చేశారు. లోటస్ పాండ్ లో జగన్ ఇంటి ముందు రోడ్డుకు అడ్డంగా కట్టడాలు నిర్మించారని పలువురు ఫిర్యాదులు చేశారని, అక్రమ కట్టడాలు తొలగించాలని లోటస్ పాండ్ సిబ్బందికి నోటీసులు ఇచ్చామని, తరువాత వాటికి కూల్చేశామని జీహెచ్ ఎంసీ అధికారులు అంటున్నారు. హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లో వైసీపీ చీఫ్ వైఎస్ జగన్ అక్రమంగా నిర్మించిన కట్టడాలను అధికారులు కూల్చివేయడంతో ఇప్పుడు రేవంత్ రెడ్డి ఎవరో ? అనే విషయం కొడాలి నానితో పాటు తెలంగాణ సీఎం గురించి మాట్లాడిన వైసీపీ నాయకులకు తెలిసి ఉంటుందని తెలంగాణ ప్రజలు అంటున్నారు. నోరు ఉందికదా అని వెనుకా ముందు ఆలోచించకుండా మాట్లాడిన కొడాలి నానితో పాటు కొందరు వైసీపీ నాయకులు ఇప్పుడు నోరుకూడా మెదపకుండా సైలెంట్ గా ఉండిపోయారని తెలుగు ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

## ఆ మంత్రిత్వ శాఖలు నా మనసుకు దగ్గరగా ఉన్నాయి..
## ప్రజలకు మేలు చేస్తా



అమరావతి: మంత్రివర్గంలో తనకు కేటాయించిన శాఖలు జనసేన మూల సిద్ధాంతాలకు, తన మనసుకు దగ్గరగా ఉన్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కీలక శాఖలు కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కిందని ఒక ప్రకటనలో తెలిపారు. తనకు కేటాయించిన శాఖలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఉపాధి హామీ నిధుల సద్వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పవన్ వెల్లడించారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీని ఉపయోగించుకునేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తానని పేర్కొన్నారు. అటవీ సంపదను కాపాడి, పచ్చదనాన్ని పెంచుతామని చెప్పారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. తీర ప్రాంతాల్లో మడ అడవుల సంరక్షణకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్‌కు ప్రజా ప్రయోజన శాఖల బాధ్యతలు అప్పగించడం పట్ల పవన్ సంతృప్తి వ్యక్తం చేశారు. పర్యాటక ప్రాజెక్టుల ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు కృషి చేస్తామన్నారు. సినీ రంగానికి రాష్ట్రంలో స్నేహపూరిత వాతావరణం నెలకొల్పుతామని వివరించారు. సినీ పరిశ్రమకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంతోపాటు ఆ రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా చూస్తానని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.

## ఆదివాసులపై కాల్పులు జరపొద్దు..
## మంత్రి సీతక్క కీలక ఆదేశాలు



ఆదివాసీలు, అటవీ సిబ్బంది మధ్య ఘర్షణల విషయంలో మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివాసీలపై ఎట్టి పరిస్థితుల్లో ఫైరింగ్ చేయొద్దని అధికారులను ఆదేశించారు. శనివారం అటవీ అధికారులతో సమావేశమైన సీతక్క.. అర్హులైన రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారులకు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. పోడు పట్టాల వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఆదివాసీలు, అటవీ సిబ్బంది మధ్య ఘర్షణలు తలెత్తకుండా చూడాలన్నారు. అటవీ చట్టాలపై ఆదివాసీలకు అవగాహన కల్పించాలని సూచించారు. చేతులు మారిన పోడు భూములపై విచారణ చేపడుతామన్నారు.

# పవన్‌కు 'పంచాయతీ'.. లోకేశ్‌కి విద్య, ఐటీ

మంత్రులకు శాఖలు కేటాయించిన సీఎం చంద్రబాబు

జగన్ బాటలో.. ఎస్సీ మహిళ అనితకు హోంశాఖ

పయ్యావుల, అనగాని, కొల్లు, నిమ్మల, గొట్టిపాటికి కీలక శాఖలు

బీజేపీ నుంచి గెలిచిన సత్యకుమార్‌కు వైద్య, ఆరోగ్యం

నారాయణకు మళ్లీ మున్సిపల్ శాఖే

చంద్రబాబు వద్దే స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ



అమరావతి: సీఎం చంద్రబాబు ఈ నెల 12వ తేదీన మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారికి శాఖలు కేటాయించిన నేపథ్యంలో ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. జనసేన అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్‌కు ఉప ముఖ్యమంత్రి హోదాతో పంచాయతీరాజ్ – గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను కేటాయించారు. నారా లోకేశ్‌కు విద్యా శాఖ (మానవ వనరుల అభివృద్ధి)తోపాటు ఐటీ శాఖ కేటాయించారు. గతంలోనూ ఆయన ఐటీ శాఖ నిర్వహించారు. కె.అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, పి.నారాయణ, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్‌కు కీలక శాఖలు లభించాయి.

### రాజధాని వ్యవహారాలు మళ్లీ నారాయణే!

పాయకరావుపేట నుంచి గెలిచిన టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వంగలపూడి అనితకు ప్రాధాన్యమైన హోంశాఖ దక్కింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ప్రభుత్వంలో తొలిసారిగా దళిత మహిళకు హోంమంత్రి పదవి కట్టబెట్టిన విషయం తెలిసిందే. తొలిసారి మేకతోటి సుచరిత, రెండోసారి తానేటి వనితకు హోంశాఖ ఇచ్చి సామాజిక న్యాయం, మహిళా సాధికారతను చాటుకున్నారు. ఇప్పుడు అదే బాటలో సీఎం చంద్రబాబు దళిత మహిళకు హోంశాఖ ఇచ్చారు. ఇక పీఏసీ ఛైర్మన్‌గా పని చేసిన పయ్యావుల కేశవ్‌కు ఆర్థిక శాఖ లభించింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చురుగ్గా వ్యవహరించిన నిమ్మల రామానాయుడుకు జలవనరుల శాఖను అప్పగించారు. రేపల్లె నుంచి మూడోసారి గెలిచిన అనగాని సత్యప్రసాద్‌కు రెవెన్యూ శాఖ బాధ్యతలు కేటాయించారు. పొంగూరు నారాయణకు మళ్లీ మున్సిపల్ శాఖ దక్కింది. 2014-19 మధ్య మున్సిపల్ శాఖ మంత్రిగా రాజధాని వ్యవహారాలన్నింటినీ ఆయన చక్కబెట్టారు. ఇప్పుడు మరోసారి అదే శాఖ ఇవ్వడంతో రాజధాని కార్యకలాపాలు నారాయణే నిర్వహిస్తారని స్పష్టమవుతోంది. బీజేపీ తరఫున గెలిచి మంత్రివర్గంలో చేరిన సత్యకుమార్‌కు వైద్య, ఆరోగ్య శాఖ అప్పగించారు. జనసేనకు చెందిన ముఖ్య నేత నాదెండ్ల మనోహర్‌కి పౌరసరఫరాల శాఖ కేటాయించారు.

### శాఖల్లో స్వల్ప మార్పులు

కొత్త ప్రభుత్వం కొలువుదీరాక శాఖల్లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీ, డ్వాక్రా వ్యవహారాలకు సంబంధించి 'సెర్ప్'ను పంచాయతీరాజ్ శాఖ నుంచి విడదీసి చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రి పరిధిలోకి తెచ్చారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమ విభాగాలు సాధారణంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఉంటాయి. తాజాగా వాటిని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రికి అప్పగించారు. పరిశ్రమల శాఖను రెండుగా విభజించి భారీ పరిశ్రమలు–వాణిజ్యం ఒకరికి కేటాయించగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలను మరొకరికి అప్పగించారు. ఇక విద్యా శాఖ పేరును మానవ వనరుల అభివృద్ధి శాఖగా మార్చారు. స్కిల్ డెవలప్‌మెంట్ శాఖను ఎవరికీ కేటాయించకపోవడం గమనార్హం. ఈ శాఖలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాల వ్యవహారాల్లోనే విపక్షంలో ఉండగా చంద్రబాబు జైలుకు వెళ్లిన విషయం విదితమే.

### సాంఘిక సంక్షేమం పరిధిలో సచివాలయాలు

వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రికి అప్పగించడం చర్చనీయాంశమైంది. ఐదేళ్ల క్రితం కొత్తగా గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ఏర్పాటైంది. ప్రతి 2 వేల జనాభాకు ఒక సచివాలయం, 50 నుంచి 70 కుటుంబాలకు ఒక వలంటీర్ చొప్పున నియమించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు ఇంటి వద్దే పౌర సేవలు, పథకాలు అందించడం తెలిసిందే. 1.21 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, 2.65 లక్షల మందిని వలంటీర్లుగా నియమించింది. ఈ వ్యవస్థను ఇప్పుడు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రికి అప్పగించడంతో దానికి అనుబంధంగా నిర్వహిస్తారని చెబుతున్నారు. సచివాలయ వ్యవస్థలోనూ భారీ మార్పులు ఉండవచ్చనే ప్రచారం జరుగుతోంది.

# జీ–7 అసంబద్ధ నిర్ణయం




పేరుకి సంపన్న దేశాలే. ప్రపంచాన్ని ఇప్పటికీ శాసిస్తున్నవే. స్వయంకృతం కావొచ్చు... అంతర్జాతీయ పరిణామాల పర్యవసానం కావొచ్చు ఆ దేశాలకూ సమస్యలుంటాయి. ఇటలీలో గురువారం ప్రారంభమైన జీ–7 దేశాల మూడురోజుల శిఖరాగ్ర సదస్సు ఈ పరిస్థితిని ప్రతిబింబించింది. చుట్టూ అనిశ్చితి, భవిష్యత్తుపై నిరాశా నిస్పృహలు వాటిని పీడిస్తున్నాయి. ఉన్న సమస్యలు చాల్లేదన్నట్టు అమెరికా అధ్యక్ష పీఠం మళ్లీ డోనాల్డ్ ట్రంప్‌కు దక్కవచ్చన్న అంచనాలు వాటిని వణికిస్తున్నాయి. మూడేళ్ల క్రితం పరిస్థితి వేరు. అప్పటికి ట్రంప్ నిష్క్రమించి జో బైడెన్ అమెరికా అధ్యక్షుడై శిఖరాగ్ర సదస్సుకు హాజరయ్యారు. వస్తూనే అందరికీ అభయమిచ్చారు. మళ్లీ ప్రపంచ సారథ్యాన్ని అమెరికా స్వీకరించి జీ–7కు అన్నివిధాలా అండదండలందిస్తుందని పూచీపడ్డారు. అదే బైడెన్ గురువారం సదస్సుకు హాజరైనప్పుడు వాతావరణం పూర్తి భిన్నంగా ఉంది. ఒకపక్క ఉక్రెయిన్‌లో రష్యా దురాక్రమణ యుద్ధం ఎడతెగకుండా సాగుతోంది. గాజాలో ఇజ్రాయెల్ మారణకాండ సరేసరి. పాలస్తీనాపై విచక్షణారహితంగా విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్‌కు పాశ్చాత్య దేశాలు, అమెరికా మద్దతిస్తున్నాయన్న ఆగ్రహంతో 1973లో ఒపెక్ దేశాలు చమురు సంక్షోభం సృష్టించినప్పుడు దానికి జవాబుగా జీ–7 ఆవిర్భవించింది. యాభైయ్యేళ్లు గడిచాక ఇప్పటికీ ఇజ్రాయెల్ తీరుతెన్నులు మారలేదు. అమెరికా మాత్రం ఆయుధాలందిస్తూనే గాజాలో దాడులు నిలపాలని ఇజ్రాయెల్‌ను బతిమాలుతోంది. మరోపక్క ఇటీవలే జరిగిన యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఎన్నికల్లో యూరొప్ రాజకీయ ముఖచిత్రం మారుతున్న వైనం వెల్లడైంది. ముఖ్యంగా ఫ్రాన్స్, జర్మనీల్లో మితవాద పక్షాలు బలపడుతున్న ఆనవాళ్లు కనబడుతున్నాయి. అసలు జీ–7కు ఆతిథ్యమిస్తున్న ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీయే మితవాద పక్షానికి చెందినవారు. వీటన్నిటికీ అదనంగా ట్రంప్ సమస్య తోడైతే జీ–7 దేశాధినేతలు నిశ్చింతగా ఎలా ఉండగలరు ఇలా పీకల్లోతు సమస్యల్లో కూరుకుపోయినా ఈ ఏడాది ఆఖరుకల్లా ఉక్రెయిన్‌కు 5,000 కోట్ల డాలర్ల (రూ. 4లక్షల కోట్లుపైగా) రుణం అందించాలని గురువారం జీ–7 అధినేతలు తీర్మానించక తప్పలేదు. ఇది సాధారణ సాయమైతే రష్యా కూడా ఎప్పటిలా ఇది సరికాదని ఖండించి ఊరుకునేది. కానీ తాజా నిర్ణయంపై తీవ్రంగా స్పందించింది. ఎందుకంటే దురాక్రమణ యుద్ధం తర్వాత అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాల్లో రష్యాకున్న 30,000 కోట్ల డాలర్ల విలువైన స్థిరాస్తులతోపాటు నగదు రూపంలోవున్న సంపదను స్తంభింపజేశారు. ఇప్పుడు ఉక్రెయిన్‌కు ఆ ఆస్తులపై ఆర్జించిన వడ్డీనుంచే రుణం అందజేయబోతున్నారు. నిజానికి గత రెండేళ్లుగా అమెరికా ఈ ప్రతిపాదన చేస్తున్నా ఈయూ దేశాలు తాత్సారం చేస్తున్నాయి. ఆ పని చేస్తే రష్యాను మరింత రెచ్చగొట్టినట్టు అవుతుందనీ, పొరుగునేవున్న తమపై అది నేరుగా దాడికి దిగే ప్రమాదం ఉంటుందనీ భావించాయి. కానీ అమెరికా ఎలాగైతేనేం నచ్చజెప్పి ఒప్పించింది. ఈయూలో ఎప్పుడూ భిన్న స్వరం వినిపించే ఫ్రాన్స్ బాహాటంగానే అమెరికా ప్రతిపాదనను వ్యతిరేకించింది. జీ–7 దేశాలన్నీ విరాళాలు సమకూర్చి, ప్రపంచ దేశాలనుంచి విరాళాలు సేకరించి ఈ రుణాన్ని అందిద్దామని ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ సూచించారు. కానీ చివరకు అమెరికా ఒత్తిడితో రష్యా ఆస్తులనుంచి వచ్చిన వడ్డీనుంచే ఇవ్వాలని తీర్మానించారు. 'ఇది నేరపూరిత చర్య. మానుంచి దుఃఖాన్ని మిగిల్చే స్పందన చవిచూడాల్సి వస్తుంది సుమా!' అని రష్యా హెచ్చరించింది. ఇప్పుడున్న నిబంధనల ప్రకారం ఏ దేశమైనా వేరే దేశం ఆస్తుల్ని స్తంభింపజేయటం పెద్ద కష్టం కాదు. కానీ వాటిని వినియోగించటానికి ఇప్పటికైతే న్యాయబద్ధమైన ప్రాతిపదికగానీ, విధానంగానీ లేవు. అమెరికా తనవరకూ చట్టపరమైన ఇబ్బందులు రాకుండా ఉక్రెయిన్ పౌరుల ఆర్థిక పునర్నిర్మాణం, అవకాశాల మెరుగుదల పేరిట రెపో చట్టం తీసుకొచ్చింది. ఈయూ ఇలాంటి చట్టమేమీ లేకుండానే రష్యా ఆస్తులనుంచి వచ్చిన లాభార్జనను పక్కనబెట్టింది. ఇప్పుడు జీ–7 అమెరికా మాదిరిగా ఒక చట్టాన్ని రూపొందించే అవకాశం ఉంది. కానీ అంతర్జాతీయ న్యాయసూత్రాల ప్రాతిపదిక లేకుండా, ఐక్యరాజ్య సమితి వంటి సంస్థల ప్రమేయం లేకుండా ఏవో కొన్ని దేశాలు ఈ తరహా చర్యలకు సిద్ధపడటం అనర్థదాయకం. ఇప్పటికే అమెరికా, పాశ్చాత్య దేశాలకు రష్యా ఒక హెచ్చరిక చేసింది. అగ్రరాజ్యాలు సరఫరా చేసిన భారీ విధ్వంసక ఆయుధాలను ఉక్రెయిన్ ఉపయోగిస్తే దాని పర్యవసానాలను ఆ దేశాలు కూడా అనుభవించాల్సి వస్తుందన్నది ప్రకటన సారాంశం. యుద్ధం మొదలైన నాటినుంచీ రష్యా ఆస్తులను చెరబట్టిన అగ్రరాజ్యాలు ఈ రెచ్చగొట్టే చర్యకు కూడా సిద్ధపడ్డాయంటే ఉన్న సంక్షోభాన్ని మరింత పెంచటమే అవుతుంది. బైడెన్‌కూ, ట్రంప్‌కూ మధ్య ఒక్క చైనా విషయంలో మాత్రమే ఏకాభిప్రాయం ఉంది. దానిపై భారీగా సుంకాలు విధించాలన్నదే ఇద్దరి ఆలోచన. కానీ ఈయూ, నాటో, జీ–7లపై ట్రంప్ గతంలో కారాలూ మిరియాలూ నూరేవారు. 2018లో కెనడాలో జీ–7 సదస్సు జరిగినప్పుడు ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రుడో సభ్యదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరిందంటూ ప్రకటించిన వెంటనే ట్రంప్ అది అబద్ధమని కొట్టిపారేశారు. సంస్థలో రష్యాను చేర్చుకోవాలని ఒత్తిడి చేశారు. ఇటీవలే ఆయన నాటో దేశాలను తీవ్రంగా హెచ్చరించారు కూడా. తాను అధికారంలోకొచ్చాక నాటోనుంచి తప్పుకుంటామనీ, అటుపై రష్యా ఆ దేశాలను ఏంచేసినా పట్టించుకోబోమనీ తెలిపారు. ఇలాంటి స్థితిలో అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గటం ఎంతవరకూ సబబో జీ–7 ఆలోచించుకోవాలి.

# ఆకాంక్షలు నెరవేర్చాలి



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రజా సమక్షంలో నాలుగోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేశారు. 17 మంది కొత్త వారితో సహా 24 మందితో తన మంత్రి మండలి జట్టును కూడా ప్రకటించారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా విచ్చేసి, కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రమాణ సమయంలో కార్యకర్తల హర్షాతిరేకాలతో సభాప్రాంగణం మార్మోగిపోయింది! జూన్ 4న టిడిపి కూటమి విజయ కేతనం ఎగురవేయడంతో మొదలైన కూటమి శ్రేణుల సందడి నిన్నటి ప్రమాణ స్వీకారంతో పతాకస్థాయికి చేరింది. గురువారం చంద్రబాబు బాధ్యతలు స్వీకరించి, కొన్ని ఎన్నికల వాగ్దానాలపై తొలి సంతకాలు చేయడంతో పాలనాపర్వం మొదలైంది. వివిధ తరగతుల ప్రజలు పెట్టుకున్న ఆశలను, ఆకాంక్షలనూ నెరవేర్చే విధంగా కొత్త ప్రభుత్వం ఇక ముందుకు సాగవల్సి ఉంటుంది. నిరంకుశ విధానాలు, ప్రజలపై భారాలూ అమలు చేస్తే జనం ఎలా స్పందిస్తారో గత ప్రభుత్వ అనుభవాన్ని సదా గుర్తు పెట్టుకోవాల్సి ఉంటుంది. విభజిత రాష్ట్రానికి రెండోసారి ముఖ్యమంత్రిగా ఎన్నికైన చంద్రబాబుకి, ఆయన మంత్రివర్గానికి ఇది చాలా బాధ్యతాయుత కాలం. రాష్ట్రం విడివడి పదేళ్లు గడచిపోయాక కూడా విభజన హామీలు నెరవేరలేదు. రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటునివ్వాల్సిన కేంద్రంలో ఈ పదేళ్లూ బిజెపియే అధికారంలో ఉంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల వ్యవధిలోనే ప్రత్యేక హోదా హామీకి మోడీ షా ప్రభుత్వం మంగళం పాడేసింది. మనం హక్కుగా పొందాల్సిన విభజన హామీలు చూస్తుండగానే తీవ్రమైన నిర్లక్ష్యానికి గురయ్యాయి. రైల్వే జోను మంజూరు, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు, వివిధ సంస్థల ఏర్పాటు వంటి కీలక బాధ్యతల నుంచి కేంద్ర ప్రభుత్వం నిస్సిగ్గుగా తప్పుకొంది. తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ మూడు రాజధానుల జపం చేసినప్పుడు మోడీ ప్రభుత్వం గోడ మీద పిల్లిలా అవకాశవాదాన్ని ప్రదర్శించింది. తన వైఖరిని స్పష్టం చేయకుండా నాన్చి, రాష్ట్ర ప్రభుత్వానిదే తుది నిర్ణయమని తేల్చి, రాష్ట్రానికి తీవ్రమైన ద్రోహం చేసింది. అలాంటి బిజెపి ఇప్పుడు చంద్రబాబు మద్దతు తప్పనిసరైన పరిస్థితుల్లో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఒకరికొకరు చాలా కీలకమూ, అవసరమూ అన్నంత ప్రదర్శన మోడీ - చంద్రబాబుల్లో బయటికి బ్రహ్మాండంగా కనిపిస్తోంది. 2014లో వలె రాష్ట్రంలో బిజెపి అధికారాన్ని పంచుకుంటుంటే, కేంద్రంలో టిడిపి మంత్రిపదవులను అంది పుచ్చుకొంది. అయితే, బిజెపి సహజంగానే తన మిత్రులకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వదని, సంపూర్ణ విశ్వాసం చూపదని అనేక రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీల అనుభవం. గతంలో చంద్రబాబు కూడా దీనిని చవి చూశారు కాబట్టి, అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం తొలినాళ్ల నుంచీ రాష్ట్ర ప్రయోజనాలే ప్రప్రథమ ప్రాధాన్య బాధ్యతగా తలకెత్తుకొని పనిచేయాలి. కేంద్ర బిజెపి మన రాష్ట్రానికి చేయాల్సింది చేయకపోగా, తెలుగు జాతి పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును కార్పొరేటు పరం చేయటానికి పూనుకొంది. ఏళ్ల తరబడి మొక్కవోని దీక్షతో ఉక్కు కార్మికులు సాగిస్తున్న నిరవధిక పోరాటమే దానిని ఇన్నాళ్లూ భద్రంగా ఉంచగలిగింది. చంద్రబాబు ప్రభుత్వం పూనుకొని, విశాఖ ఉక్కును ప్రభుత్వరంగంలోనే నిలబెట్టి, సొంత గనులూ సాధించాలి. రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో సహా అన్ని విభజన హామీలూ ఆచరణలోకి వచ్చేలా నిక్కచ్చిగా, నిరంతరాయంగా పనిచేయాలి.

రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి, నిర్వాసితులకు సంపూర్ణంగా పరిహారం, పునరావాసం కల్పన వంటి కీలక బాధ్యతలను నెరవేరుస్తూనే– ఎన్నికల ప్రాంగణంలో ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలనూ అమలు చేయాలి. మోడీ షాల మాటల మాయోపాయంలో కాలహరణం జరిగిపోకుండా తొలిరోజు నుంచీ న్యాయబద్ధమైన రాష్ట్ర హక్కుల కోసం, ప్రకటిత హామీల అమలు కోసం గొంతెత్తాలి. తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో ఎన్‌టి రామారావు స్థాపించిన పార్టీ రాష్ట్రాల హక్కుల పరిరక్షణకు గట్టిగా పనిచేయాలి.